# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 13 డిసెంబర్ 2025 | సంపుటి: 16 | సంచిక: 291 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రజల్ని చంద్రుడిపైకి తరలించాలా?

ప్రజల్ని మరెక్కడికైనా పంపాలా?

భూకంపాల పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,డిసెంబర్12(ప్రజాజ్యోతి): ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీంకోర్టు మిగతా 2లో..

## భారత పౌరసత్వం వదులుకున్న 9లక్షల మంది

పార్లమెంటుకు వెల్లడించిన విదేశీ వ్యవహారల మంత్రి

న్యూఢిల్లీ,డిసెంబర్12(ప్రజాజ్యోతి): గత ఐదేళ్లలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంటులో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విదేశీ పౌరసత్వాన్ని పొందుతున్న మిగతా 2లో..



చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

# దేశంలో రెండుదశల్లో జన కులగణన

- రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం
- డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం
- పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
- బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
- పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
- నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
- రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు.. వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,డిసెంబర్12(ప్రజాజ్యోతి): చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. మిగతా 2లో..

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం



- లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం
- చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- బస్సుప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి
- మృథుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసని పవన్, మంత్రులు



అల్లూరిజిల్లా,డిసెంబర్12(ప్రజాజ్యోతి): అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెల్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను మిగతా 12లో..

## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం

జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి సిఎం భట్టి, శ్రీధర్ బాబు చర్చ

హైదరాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి): ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని మిగతా 12లో..



మిగతా 2

# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

సీఎం రేవంత్, కేటీఆర్‌లతో వేర్వేరుగా భేటీ

హైదరాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి): నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి మిగతా 2లో..

## సీఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమచారం

హైదరాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే మిగతా 2లో..

## సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్కుల ధ్వంసంపై విచారణ



హైదరాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో మిగతా 2లో..

## నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

హైదరాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి): ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ మిగతా 12లో..



# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

- 44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ
- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాంది
- పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి): పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యి ందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు మిగతా 12లో..

## తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

- ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా
- బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా?
- తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు
- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్
- కాంగ్రెస్ హామీలే తప్ప అమలు లేదు
- పాతబస్తీ జనంబాటలో కవిత విమర్శలు



హైదరాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మిగతా 12లో..

# సంపాదకీయం

## పల్లె రైజింగ్‌తోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం !

తెలంగాణ పల్లెపోరులో తొలిదశ పూర్తయ్యింది. మలిదశ, మూడోదశతో పంచాయితీ ఎన్నికలు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ గెలుపొందినట్లు సమాచారం. గుర్తులు లేకుండా పోరు జరిగినా, సాధారణంగా అధికార పార్టీ అండదండలు ఉన్నవారే సర్పంచ్‌లుగా గెలుస్తారు. విపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలోనే గెలిచారు. బిజెపి కూడా సత్తా చాటింది. ఈ క్రమంలో గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు ఉద్యుక్తులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ఎందుకంటే తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటుతోంది. ప్రజలు సిఎంపై నమ్మకంతో ఉన్నారని తెలుస్తోంది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులు అత్యధిక సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకున్న తీరును చూస్తే ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. మిగతా రెండు విడతల్లోనూ భిన్నంగా ఫలితాలు ఉండవు. ఉన్నా పట్టించు కోవద్దు. ఎవురు గెలిచినా గ్రామ అభివృద్ధిలో భాగం చేయాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అభివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్ ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ అవసరాన్ని ప్రపంచం గుర్తించింది. ఇందులో పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. ఇటీవల ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా జరిగింది. 'తెలంగాణ రైజింగ్' పేరుతో జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధానంగా అంతర్జాతీయ పెట్టుబడులను సాధించటం, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటం; 2047 నాటికి దేశ జీడీపీలో 10శాతం వాటాను సాధించటం; చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... మొదలైన లక్ష్యాలతో జరిగింది. ఈ సమ్మిట్‌లో దాదాపుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డ్. ఇలాంటి సమయంలోనే గ్రామాలను అభివృద్ధిలో భాగం చేయాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను అందుకు సన్నద్ధం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. ఈ క్రమంలో కొత్త సర్పంచ్‌ల రాకతోనే వారిని కార్యక్షేత్రంలోకి దింపాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి.

# దేశంలో రెండుదశల్లో జన కులగణన

మొదటిపేజీ తరువాయి..

2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ పక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన పక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ పక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం ఇచ్చింది. . చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపునకు ఆమోదం అలభించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి-మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు ఇవ్వనున్నారు. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధనం పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు.ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెస్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.



## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

### ఉత్తరాది నుంచి శీతలగాల తాకిడి
### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారి తెలిపారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. రెండ్రోజుల పాటు శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. పొగ మంచు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

మొదటిపేజీ తరువాయి..

ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు



విచారణ కొనసాగుతోంది. ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించ నుంది.

# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

మొదటిపేజీ తరువాయి..

తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు. జూబ్లీ హిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన అఖిలేశ్.. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు. అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేర్వేరు పార్టీల్లో ఉన్న యాదవులంతా ఒక్కటేనని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలుసుకున్నట్లు చెప్పుకొచ్చారు. సదర్ సమ్మేళనానికి గొప్పగా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూపీలో బీజేపీని వెనక్కి నెడుతున్నామని.. పీపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ వచ్చేది కాదని అఖిలేష్ యాదవ్ తెలిపారు.



## ప్రజల్ని చంద్రుడిపైకి తరలించాలా?

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ



దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును జస్టిన్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నా[illegible] ప్రతిగా..అయితే మనం అందర్ని చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది. భూకంపం సంభవించినప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

## భారత పౌరసత్వం వదులుకున్న 9లక్షల మంది

భారతీయుల సంఖ్య మరింత పెరిగిందని.. గడిచిన ఐదేళ్లలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని కేంద్రమంత్రి కీర్తివర్ధన్ సింగ్ పేర్కొన్నారు.భారత పౌరసత్వం విషయంలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వాన్ని వదులుకొనే వ్యక్తుల వార్షిక రికార్డులను ప్రభుత్వం భద్రపరుస్తోందని తెలిపారు. ఆ రికార్డుల ప్రకారం.. 2011-2019 మధ్య 11,89,194 మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని తెలిపారు. గత 14 సంవత్సరాల్లో భారత్‌లోని 20 లక్షలకు పైగా ప్రజలు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నట్లు డేటా సూచిస్తోంది. దీంతో విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకునే భారతీయుల సంఖ్యలో పెరుగుదల కనిపిస్తున్నట్లు విదేశాంగ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాల కోసం భారత్ యువత నకిలీ గల్ఫ్ ఉద్యోగ ఆఫర్లకు ఆకర్షితులై అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల బారిన పడుతున్నారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇటీవల ఇటువంటి కేసులు తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటిలో చాలావరకు సోషల్ మీడియాలో ఉద్యోగ ఆఫర్లను నమ్మడంతోనే మొదలవుతున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇటువంటివి నివారించడానికి సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ప్రకటనల ద్వారా విదేశాంగ శాఖ యువతకు అవగాహన కల్పిస్తోందన్నారు. నమోదు కాని ఏజెంట్లపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 2025 నాటికి 3,505 నమోదుకాని ఏజెంట్ల వివరాలను ఇ-మైగ్రేట్ పోర్టల్‌లో పొందుపరిచామన్నారు.


## నోటీసు

నం. 250170114 కానిస్టేబుల్ (G.D.), దీపక్ కుమార్ పటేల్. S/o Sh. సుభాష్ పటేల్, గ్రామం- ఇస్లాం నగర్. పోస్ట్ ఆఫీస్-ఇచ్చోడ పోలీస్ స్టేషన్-ఇచ్చోడ, జిల్లా-ఆదిలాబాద్, రాష్ట్రం-తెలంగాణ, పిన్ కోడ్-504307 మీరు 08-06-2025(FN)న రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్, కిమిన్ ITBP నుండి సమర్థ అధికారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైనట్లు గుర్తించబడిందని ఇందుమూలంగా తెలియజేయ బడుతోంది.

2. మీరు వివిధ సందర్భాలలో విధులకు హాజరు కావాలని లిఖితపూర్వకంగా ఆదేశించబడ్డారు. కానీ అనేక ఆదేశాలు జారీ చేయబడినప్పటికీ విధులకు హాజరు కావడంలో విఫలమయ్యారు. తగినంత అవకాశం ఇచ్చినప్పటికీ మీరు నిరంతరం గైర్హాజరు కావడం ఉద్దేశపూర్వక అవిధేయత మరియు అనధికారిక గైర్హాజరును సూచిస్తుంది. తత్ఫలితంగా, 17 Bn, ITBP ఆర్డర్ నం. 7079-86 తేదీ 03.10.2025 ద్వారా 08-06-2025(FN) నుండి మీరు **పారిపోయినట్లు** ప్రకటించబడ్డారు.

3. పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, ఈ నోటీసు దినపత్రికలలో ప్రచురించబడిన తేదీ నుండి 15 రోజులలోపు 17 Bn, ITBP, రెకాంగ్ పియో, కిన్నౌర్ జిల్లా, రాష్ట్రం-హిమాచల్ ప్రదేశ్-172107 వద్ద విధులకు హాజరు కావడానికి లేదా మీ వ్రాతపూర్వక వివరణ మరియు ప్రాతినిధ్యాన్ని సమర్పించడానికి మీకు ఇందుమూలంగా ఒక చివరి అవకాశం ఇవ్వబడింది. లేకుంటే ITBPF చట్టం మరియు నియమాలలో ఉన్న నిబంధనల ప్రకారం మీరు **'సర్వీస్ నుండి తొలగించబడతారు'**. దాని పరిణామాలకు మీరు మాత్రమే బాధ్యత వహించాలి.

కమాండెంట్
17 బెటాలియన్, ఐ.టి.బి. పోలీస్

CBC 19112/11/0198/2526

## మాదారం గ్రామపంచాయతీలోటిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని

### తెలంగాణ బోగ్గుగని కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్ మల్రాజ్ శ్రీనివాసరావు



**తాండూర్, డిసెంబర్ 12 ప్రజాజ్యోతి :** మాదారం గ్రామపంచాయతీలో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని తెలంగాణ బోగ్గుగని కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్ మల్రాజ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు మాదారం టౌన్ షిప్ లో కార్మికులను మరియు కార్మిక కుటుంబాలను కలిసి బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు ఆర్ శ్రీనివాస్ ఏరియా కార్యదర్శి మారిన వెంకటేష్ నాయకులు జూనియర్ తిరుపతి గొల్ల కృష్ణ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ కాలభైరవ వార్షికోత్సవ మహోత్సవం

– కష్టాలు కడతేర్చే కాల భైరవ – పండితులు విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ వెల్లడి







**ఖానాపూర్ డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** భక్తి భావనలతో పోలిస్తే ఎలాంటి క్లిష్టకరమైన కష్టాలునైన తొలగించేది కాలభైరవ స్వామి అని ఆలయ అర్చకులు పండితులు శ్రీ విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ అన్నారు ఖానాపూర్ పట్టణం ఉత్తర గోదావరి గౌతమి నది తీర ప్రాంతం శ్రీరామ్నగర్ లో గల అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ మహాదేవ ఆలయంలో గల కాల భైరవుని ఏడవ వార్షికోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా ఘనంగా జరిగింది ఆలయ అధ్యక్షులు కాలేరి జనార్దన్ నాయిని సంతోష్తో పాటు ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధ్యాత్మిక జప హోమ ప్రత్యేక అభిషేక పూజలను వేద పండితులు విష్ణుభట్ల కీర్తి రాజశేఖర్ శర్మ ఆలయ అర్చకులు చండి ఉపాసకులు విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ, ఆధ్వర్యంలో సహాయకులు ప్రవీణ్ శర్మల బృందం కార్యక్రమాల సందర్భంగా ఆలయంలో గణపతి పూజ పుణ్యవచనం ఆలయ శుద్ధి అభిషేకం మహా చండీయాగం కాలభైరవ హోమం పూర్ణ హృతి ప్రత్యేక అభిషేకాలతో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నా భక్తులకు వార్షికోత్సవ సందర్భంగా కాశీ కంకణాలు భైరవ ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ కాలభైరవ వార్షికోత్సవ మహోత్సవం

– కష్టాలు కడతేర్చే కాల భైరవ
– పండితులు విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ వెల్లడి



**ఖానాపూర్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** భక్తి భావనలతో పోలిస్తే ఎలాంటి క్లిష్టకరమైన కష్టాలునైన తొలగించేది కాలభైరవ స్వామి అని ఆలయ అర్చకులు పండితులు శ్రీ విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ అన్నారు ఖానాపూర్ పట్టణం ఉత్తర గోదావరి గౌతమి నది తీర ప్రాంతం శ్రీరామ్నగర్లో గల అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ మహాదేవ ఆలయంలో గల కాల భైరవుని ఏడవ వార్షికోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా ఘనంగా జరిగింది ఆలయ అధ్యక్షులు కాలేరి జనార్ధన్ నాయిని సంతోష్ తో పాటు ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధ్యాత్మిక జప హోమ ప్రత్యేక అభిషేక పూజలను వేద పండితులు విష్ణుభట్ల కీర్తి రాజశేఖర్ శర్మ ఆలయ అర్చకులు చండీ ఉపాసకులు విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ, ఆధ్వర్యంలో సహాయకులు ప్రవీణ్ శర్మ ల బృందం కార్యక్రమాల సందర్భంగా ఆలయంలో గణపతి పూజ పుణ్యవచనం ఆలయ శుద్ధి అభిషేకం మహా చండీయాగం కాలభైరవ హోమం పూర్ణ హృతి ప్రత్యేక అభిషేకాలతో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నా భక్తులకు వార్షికోత్సవ సందర్భంగా కాశీ కంకణాలు భైరవ ప్రసాదాలను అందజేశారు

## పులి సంచారంతో ప్రజల భయాందోళన



**మంచిర్యాలరూరల్ డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** శ్రీరాంపూర్ ఏరియా–జైపూర్ మండలం పరిసరాల్లో పులి సంచారం నాలుగో రోజుకూ కొనసాగుతుండడంతో బొగ్గు గని కార్మికులు,సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.గనుల వెనుక వైపు ఉన్న కొండ–అడవి ప్రాంతంలలో రెండు పులులు సంచరిస్తున్నట్లు అటవీ శాఖ ధృవీకరించడం భయం మరింత పెంచింది.గురువారం రాత్రి ఆర్కే–8 గని సమీపంలోని శ్మశానవాటిక వద్ద పులి ప్రత్యక్షం కావడం,ఆ వైపు వెళ్తున్న రమేష్ చరవాణి లో తీయడంతో వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం ప్రజల్లో కలవరాన్ని రేపింది.డిప్యూటీ ఫారెస్టు రేంజ్ అధికారి అజహర్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ టీమ్ పులుల పాదముద్రలను గుర్తించి ట్రాకింగ్ ప్రారంభించినా.. ప్రజలకు రక్షణ నిచ్చే స్పష్టమైన చర్యలపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పటికి, ఈసారి గనుల ప్రాంతం దగ్గర పులి సంచారం తీవ్రమైందన్న అభిప్రాయం స్థానికులది.

**:పులి సంచారంపై ఫారెస్ట్ శాఖ తీసుకోవాల్సిన తక్షణ చర్యలు :** హై–అలర్ట్ జోన్ ప్రకటించడం.శ్రీరాంపూర్ గనులు, జైపూర్ మండలంలోని అడవి–గ్రామ పరిధిని తీవ్ర అప్రమత్త ప్రాంతంగా ప్రకటించాలి.దీనివల్ల గ్రామస్తులకు, గనుల కార్మికులకు ముందుగానే హెచ్చరికలు చేరతాయి.

**ట్రాప్ కెమెరాల ఇన్స్టాలేషన్ :**

పులుల కదలికలను రియల్ టైమ్లో గుర్తించేందుకు గనుల పరిసరాల్లో, గ్రామ అంచుల్లో వెంటనే ట్రాప్ కెమెరాలు అమర్చాలి. ఇవి ఎక్కడ సంచరిస్తున్నాయన్న సమాచారం వెంటనే కంట్రోల్ రూమ్కి చేరవయాలి.

**ప్రత్యేక మోయినేటరీ టీమ్ ఏర్పాటు :**

అనుభవజ్ఞులైన ట్రాకర్లతో కూడిన టైగర్ పేట్రోలింగ్ టీమ్ ఏర్పాటు చేయాలి.

వారికి రాత్రిపూట థెర్మల్ డ్రోన్స్, జీపీస్ అవసరం.

**ప్రజలకు రియల్–టైమ్ వార్నింగ్ సిస్టమ్ :** గ్రామాల్లో మైక్ అనౌన్స్మెంట్లు,వాట్సాప్ గ్రూప్ అలర్టు, గనుల్లో సైరన్ సిస్టమ్ అత్యవసరం. పులి సంచారం ఉన్నప్పుడు ప్రజలు రాత్రివేళ ఇళ్ల బయట తిరగకుండా, ఒంటరిగా వెళ్లకుండా సూచించాలి.

**పులుల కోసం నీటి–ఆహార వనరుల ఏర్పాటు :** ప్రాణులకు అడవి లోపలనే నీరు, ఆహారం అందేలా చర్యలు తీసుకుంటే అవి గ్రామాల వైపు రాకుండా కంట్రోల్ చేయవచ్చు.

**ఇది శాస్త్రీయంగా ఫలితాలు ఇచ్చిన పద్ధతి :** ప్రజలకు భరోసా కల్పించేందుకు అధికారులు చేయాల్సినవి పారదర్శక సమాచారం ఇవ్వాలి.ఆఫిషియల్ అప్డేట్లు లేకపోతే ఊహాగానాలు పెరుగుతాయి. ప్రజల్లో ఆందోళన తగ్గించాలంటే రోజువారీ 2 బులెటిన్లు విడుదల చేయాలి. పోలీసులు–ఫారెస్ట్ సంయుక్త పహారా పెంచడంతో ప్రజలకు నమ్మకం పెంచడానికి రాత్రిపూట గ్రామాల్లో జాయింట్ పహారా అవసరం.

**కార్మికులకు ప్రత్యేక మార్గదర్శకాలు :**

గనుల కార్మికులకు మార్నింగ్–ఈవెనింగ్ షిఫ్ట్లో మాస్ బ్రీఫింగ్ ఇవ్వాలి.వారికి పులి కనిపించినప్పుడు పరుగెత్తవద్దు,ఒక్కచోట నిలబడి శబ్దం చేయాలి,గుంపుగా ఉండాలి,అనే సూచనలు చేయాలి.పులి సంచారం సాధారణ ఘటన కాదు.ఇది గనులు–గ్రామాలు–అటవీ వనరుల మధ్య ఘర్షణకు సిగ్నల్.జైపూర్ మండలంలో రెండు పులులు కనిపించడం అడవి పునరుద్ధరణకు సంకేతం అయినా.. ప్రజల రక్షణ అత్యంత ప్రాధాన్యం.ఫారెస్ట్ శాఖ ముందస్తు చర్యలను కఠినతరం చేయాలి, ప్రజల్లో బాధ్యతాయుతమైన జాగ్రత్తలు పెరగాలి.ఈ సంఘటన అటవీ శాఖ పనితీరుకు ఒక అగ్ని పరీక్షగా మారింది.

## పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్గా జక్కు సుష్మ

– 2919 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం
– భర్త రికార్డును బద్దలు కొట్టిన భార్య



**జన్నారం, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలో తొలి విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జక్కు సుష్మ భూమేష్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. పొనకల్లో జక్కు సుష్మ భూమేష్, సులవ శైలజ జనార్దన్,దర్శనాల అనసూయ మల్లేష్లు పోటీలో ఉన్నారు. పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ లో 6800 ఓట్ల పై చిలుకు ఉండగా 4600 పై చిలుకు పోలయ్యాయి.అందులో 3465 ఓట్లు జక్కు సుష్మ భూమేష్ కు ,సులవ శైలజ జనార్దన్ కు 500కు పైగా,దర్శనాల అనసూయ మల్లేష్ కు 500 కు పైగా ఓట్లు పడ్డాయి.మిగతావి కొన్ని నోటా కి,మరికొన్ని చెల్లని నోట్లు పడ్డాయి. చివరికి 2919 ఓట్ల భారీ మెజారిటీతో పొనకల్ గ్రామ సర్పంచ్ గా జక్కు సుష్మ విజయం సాధించారు.గత పంచాయతీ ఎన్నికల్లో ప్రస్తుత సర్పంచ్ భర్త జక్కు భూమేష్ 550 కి పైగా మెజారిటీ సాధించి అప్పటివరకు ఎవ్వరు సాదించని మెజారిటీ సాధించి గెలిచారు.కానీ ప్రస్తుతం జరిగిన పొనకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ భార్య జక్కు సుష్మ పోటీ చేసి 2919 ఓట్ల భారీ మెజారిటీ సాదించి ఆమె భర్త రికార్డు ను బద్దలు కొట్టారు.మంచిర్యాల జిల్లా లో మొదట విడత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఇంత మెజార్టీ ఎవరు సాదించలేదని రాజకీయ నాయకులు, ప్రజలు అనుకుంటున్నారు. ఈ సందర్భంగా పొనకల్ గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీ సాధించిన జక్కు సుష్మ భూమేష్ ను పలువురు అభినందించారు.పొనకల్ నూతన సర్పంచ్ అభ్యర్థి జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ప్రకటించిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఆయన సహాయ సహకారాలతో పొనకల్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి



### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 12, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 2వ విడతలో భాగంగా ఈ నెల 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అరత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అరత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవ కలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి..

**తాండూర్ డిసెంబర్ 12 ప్రజాజ్యోతి :** గ్రామాల అభివృద్ధికి పాటుపడే, గ్రామ అభ్యున్నతికి కట్టుబడి ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనె స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని మాదారం ,మాదారం త్రీ ఇంక్లైన్ ,రాజీవ్ నగర్, అచలాపూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించి, రోడ్ షో చేపట్టారు .ఈ సందర్భంగా మాదారం ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని టిఆర్ఎస్ పార్టీకి అప్పగిస్తే ,కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకొని తెలంగాణ రాష్ట్రంపై 8 లక్షల కోట్ల అప్పును చేసిందన్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన హామీలను ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ,ఏకకాలంలో రైతులకు రుణమాఫీ ,500 రూపాయలకే గ్యాస్, రైతు భరోసా నిధుల విడుదల తోపాటు ప్రతి గ్రామంలో వాడవాడన సిసి రోడ్లతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత పదేళ్ల పాలనకు, ఈ రెండేళ్ల అభివృద్ధికి తేడాను గమనించి అభివృద్ధి చేసిన కాంగ్రెస్ అభ్యర్థులకే ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు . ఓటమి భయంతోనే ప్రతిపక్ష బిజెపి బిఆర్ఎస్ లు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణ చేస్తున్నాయన్నారు మాదారం ఓపెన్ కాస్ట్ అయితే గనక ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పించడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా అభ్యర్థులంతా కలిసి మాదారం గ్రామస్తులకు వాగ్దానం చేశారు గ్రామంలోని ప్రధాన సమస్య అయిన కోతుల సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు కాంగ్రెస్ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులందరినీ గెలిపిస్తే



గెలిచిన వెంటనే సొంత ఖర్చులతో కోతులను పట్టిస్తామని హామీ ఇచ్చారు ఒకవేళ హామీని నెరవేర్చుకొని పక్షంలో ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల్లో ఓటు అడగబోమని స్పష్టం చేశారు ఆయా కార్యక్రమాల్లో డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యాయులు పేరం శ్రీనివాస్ సింగల్ విండో వైస్ చైర్మన్ కడారి రత్నాకర్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు సింగిల్ విండో మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్ సర్పంచ్ అభ్యర్థులు పుట్ట శ్రీనివాస్ కృష్ణ పెళ్లి లక్ష్మీనారాయణ మామిడాల లలిత తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యం అనేది ఒక ప్రాథమిక మానవ హక్కు

### డాక్టర్ ఎస్ అనిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని

**మంచిర్యాల, 12, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** ఆరోగ్యం ఒక హక్కు, ఆరోగ్యం అనేది ఒక ప్రాథమిక మానవ హక్కని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత అన్నారు .భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు, సార్వత్రిక హెల్త్ కవరేజ్ ను సాధించే దిశగా అడుగులు వేస్తున్నాయని ప్రతి సంవత్సరము డిసెంబర్ 12న అంతర్జాతీయ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే జరుపుకుంటున్నామన్నారు . మంచిర్యాల జిల్లాలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే అంతర్జాతీయ యూనివర్సిటీ హెల్త్ కవరేజ్ డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సమీక్ష అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ,డాక్టర్ వేదమయాస్ సంచాలకులు, జిల్లా ప్రభుత్వాసుపత్రి , డిస్టిక్ లీగల్ అథారిటీ కౌన్సిల్ సభ్యుడు అడ్వకేట్ మమ్మద్ సందాని లు ప్రారంభించారు. ఈ మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిట ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ తరపున చేపట్టుతున్నట్లు కార్యక్రమాలను వివరించారు. ప్రజలందరికీ ఆర్థిక ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యాన్ని ఇది చెపుతుందని, జిల్లాలో ఆయుష్మాన్ ,ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు, డయాలసిస్ సెంటర్లు, ప్రైవేట్ ఆస్పత్రులన్ని కూడా ప్రజలకు వైద్యం అందుబాటులో ముందుంటున్నట్లు తెలిపారు. కావున ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందిస్తున్నామని, అదే విధంగా జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలన్ని విజయవంతంగా చేస్తున్నట్లు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ అవసరమైన ఆరోగ్య సేవలు ఎప్పుడూ , ఎక్కడ అవసరమైతే అప్పుడు ఆర్థిక ఇబ్బందులు లేకుండా లభించాలని, ఇది కేవలం ఆసుపత్రిలో చేరడమే కాదని, నివారణ సంరక్షణ చికిత్స ,పునరావస, ఉపశమన సంరక్షణతో కూడిన పూర్తి వైద్య సేవలు అందాలని, అందువలన ఆరోగ్య సంరక్షణ కోసము ప్రభుత్వాలు, పౌరుల సమిష్టి బాధ్యత అని, అందువలన వైద్య ఖర్చుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు పేదరికంలోకి నెట్టబడుతున్నారన్నారు. ప్రజలు తమ ఆరోగ్యానికి లేదా వారి పిల్లల చదువుకు మధ్య ఎంపిక చేసుకోవలసిన పరిస్థితి ఉండకూడదని, సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ అనేది ఆరోగ్య సమానత్వాన్ని ప్రోత్సహిస్తుందని, నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా నిర్ధారిస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన జనాభా, దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత సమర్థవంతంగా దోహదం చేస్తుందని, తద్వారా బలమైన, స్థితిస్థాపకమైన సమాజలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భవతులు, ఆరోగ్య






సిబ్బంది, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిపిఓ ప్రశాంతి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నోటీసు

నం. 250170114 కానిస్టేబుల్ (G.D.), దీపక్ కుమార్ పటేల్. S/o Sh. సుభాష్ పటేల్, గ్రామం- ఇస్లాం నగర్. పోస్ట్ ఆఫీస్-ఇచ్చోడ పోలీస్ స్టేషన్-ఇచ్చోడ, జిల్లా-ఆదిలాబాద్, రాష్ట్రం-తెలంగాణ, పిన్ కోడ్-504307 మీరు 08-06-2025(FN)న రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్, కిమిన్ ITBP నుండి సమర్థ అధికారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైనట్లు గుర్తించబడిందని ఇందుమూలంగా తెలియజేయ బడుతోంది.

2. మీరు వివిధ సందర్భాలలో విధులకు హాజరు కావాలని లిఖితపూర్వకంగా ఆదేశించబడ్డారు. కానీ అనేక ఆదేశాలు జారీ చేయబడినప్పటికీ విధులకు హాజరు కావడంలో విఫలమయ్యారు. తగినంత అవకాశం ఇచ్చినప్పటికీ మీరు నిరంతరం గైర్హాజరు కావడం ఉద్దేశపూర్వక అవిధేయత మరియు అనధికారిక గైర్హాజరును సూచిస్తుంది. తత్ఫలితంగా, 17 Bn, ITBP ఆర్డర్ నం. 7079-86 తేదీ 03.10.2025 ద్వారా 08-06-2025(FN) నుండి మీరు **పారిపోయినట్లు** ప్రకటించబడ్డారు.

3. పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, ఈ నోటీసు దినపత్రికలలో ప్రచురించబడిన తేదీ నుండి 15 రోజులలోపు 17 Bn, ITBP, రెకాంగ్ పియో, కిన్నౌర్ జిల్లా, రాష్ట్రం-హిమాచల్ ప్రదేశ్-172107 వద్ద విధులకు హాజరు కావడానికి లేదా మీ వ్రాతపూర్వక వివరణ మరియు ప్రాతినిధ్యాన్ని సమర్పించడానికి మీకు ఇందుమూలంగా ఒక చివరి అవకాశం ఇవ్వబడింది. లేకుంటే ITBPF చట్టం మరియు నియమాలలో ఉన్న నిబంధనల ప్రకారం మీరు '**సర్వీస్ నుండి తొలగించబడతారు**'. దాని పరిణామాలకు మీరు మాత్రమే బాధ్యత వహించాలి.

కమాండెంట్
17 బెటాలియన్, ఐ.టి.బి. పోలీస్

CBC 19112/11/0198/2526

## "అవకాశం ఇస్తే మల్దకల్ ను ఆదర్శ గ్రామంగా మారుస్తా":సర్పంచ్ అభ్యర్థి ఉప్పరి చిట్టెమ్మ గోపాల్

**మల్దకల్ డిసెంబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్దకల్ మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఉప్పరి చిట్టెమ్మ గోపాల్ ప్రచారం శుక్రవారం కొనసాగింది.ప్రజా సేవ చేసే అవకాశం కల్పించండి.మల్దకల్ ను అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు.ఒకసారి అవకాశం ఇస్తే అన్ని



విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని,తనకు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ,మల్దకల్ మేజర్ గ్రామపంచాయతీ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని తనకు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ, మల్దకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పరి చిట్టెమ్మ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో అందరికీ అందుబాటులో ఉండి,అందరి సమస్యలను తన సమస్యగా భావించి గ్రామాభివృద్ధికి తోడ్పడతానని, గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం,త్రాగునీటి వసతి,డ్రైనేజీ వ్యవస్థ కు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి,గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగు పడటానికి కృషి చేస్తానని,వృద్ధులకు, వికలాంగులలో అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు,ఇప్పటికే మంజూరైన ఇంటి బిల్లుల చెల్లింపులకు ప్రత్యేకంగా కృషి చేస్తానని,గ్రామంలో నెలకొన్న సమస్యలన్నింటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో అధికమించి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ఆడబిడ్డకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఆమె కోరారు.

## 2వ,విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

### జిల్లాలో 567కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు

**గద్వాల డిసెంబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గ్రామ పంచాయతీ 2వ,విడత ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్




తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి రెండవ విడత పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ ర్యాండమైజేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశామని,ఈనెల 14వ,తేదీన జిల్లాలోని ఐజ,మల్దకల్, వడ్డేపల్లి,రాజోలి (4) మండలాల్లో కలిపి మొత్తం 716 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఏకగ్రీవాల అనంతరం మిగిలిన 567 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు.2వ,విడత ఎన్నికలలో 1,34,601మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారని, పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధుల నిర్వహణ విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు.ఎన్నికల సిబ్బంది వివరాలను సంబంధిత మండలాల తహసీల్దార్ లకు వెంటనే అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్,జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగేంద్రం,ఈ.డి.యం.శివ,ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

అడ్డాకుల. డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలో



బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని, అడ్డాకుల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు, త్రాగునీరు వంటి సమస్యలను తీర్చడంతో పాటు గ్రామంలోని ప్రతి వార్డులో మురికినీటి సమస్య లేకుండా డ్రైనేజీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలోని 12 వార్డులలో సిసి రోడ్లను ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా చెట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 17వ తేదీన జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.

# పొగమంచు ముప్పు: రోడ్లపై అప్రమత్తతే రక్షణ

– శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రతా సూచనలు విడుదల చేసిన ఎస్పీ దరావత్ జానకి

మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ) శీతాకాలం తీవ్రత పెరగడంతో తెల్లవారుజామున మరియు రాత్రి సమయంలో ఏర్పడుతున్న పొగమంచు కారణంగా ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, డ్రైవర్లు మరియు ప్రజలు తప్పనిసరిగా భద్రతా నియమాలను పాటించాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి పిలుపునిచ్చారు. తెల్లవారుజామున వాకింగ్ చేసే వారు, గ్రామ%-%పట్టణ రహదారులపై ప్రయాణించే వాహనదారులు అధిక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. విజిబిలిటీ తగ్గిపోవడం వల్ల డ్రైవర్లు ముందున్న వ్యక్తులు, వాహనాలు గమనించలేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

**పొగమంచు సమయంలో వాహనదారులు పాటించాల్సిన ముఖ్య సూచనలు :**

1. హెడ్‌లైట్లు, ఫాగ్ లైట్లు ఆన్‌లో ఉంచాలిబీ లో బీమ్‌ను మాత్రమే ఉపయోగించాలి.
2. వేగాన్ని తగ్గించి, ఓవర్ స్పీడ్ పూర్తిగా నివారించాలి.



3. ముందున్న వాహనానికి సురక్షిత దూరం తప్పనిసరిగా పాటించాలి.
4. రోడ్డుపై వైట్ మార్కింగ్‌లను దాటి ప్రయాణించరాదు.
5. అవసరమైతే మాత్రమే డిప్పర్, హారన్ వాడాలి.
6. ఇండికేటర్లు, బ్రేక్ లైట్లు, వైపర్లు సరిగా ఉన్నాయో ముందుగానే చెక్ చేసుకోవాలి.
7. ఇతరులను బ్లైండ్ చేసే హై బీమ్ వాడరాదు.
8. టైర్లు, బ్రేకులు సహా వాహనం మొత్తం బాగుందో నిర్ధారించాలి.
9. రోడ్డు పక్కన వాహనాలు అడ్డంగా నిలపరాదుబీ అవసరమైతే పార్కింగ్ లైట్లు ఆన్లో ఉంచాలి.
10. మద్యం సేవనం, నిద్రలేమితో డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం, పూర్తిగా నిషేధం.

**వాకింగ్ చేసే ప్రజలకు ప్రత్యేక సూచనలు:**

1. తెల్లవారుజామున హైవేలు, ప్రధాన రోడ్లపై వాకింగ్ చేయడం ప్రమాదకరం.
2. పొగమంచు కారణంగా డ్రైవర్లకు ముందున్న వ్యక్తులు కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి.
3. గ్రౌండ్లు, కాలనీలు, పార్కులు వంటి సురక్షిత ప్రదేశాల్లోనే వాకింగ్ చేయాలి.
4. రోడ్డుపక్కన నడవాల్సి వస్తే లైట్ కలర్ లేదా రెఫ్లెక్టివ్ దుస్తులు ధరించడం మంచిది.
5. వృద్ధులు, పిల్లలు, మహిళలు రోడ్డు పక్కన వాకింగ్ చేయకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

**ప్రజలకు ఎస్పీ హెచ్చరిక:**

ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, అలాగే రాత్రి 8 గంటల తరువాత పొగమంచు తీవ్రంగా ఉండే సమయాల్లో అనవసర ప్రయాణాలు చేయవద్దని ఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితులు తప్ప ప్రయాణాల్ని నివారించాలని చెప్పారు.

"ప్రతి పౌరుడి ప్రాణ రక్షణ మా ప్రాముఖ్యత. పొగమంచు సమయంలో అప్రమత్తతే ప్రమాదాల




నివారణకు మార్గం" అని ఎస్పీ జానకి తెలిపారు.

అత్యవసర సమయంలో డయల్ 100 / 112కి వెంటనే కాల్ చేయవచ్చని జిల్లా పోలీస్ శాఖ తెలిపింది.

# సవరమ్మను భారీ మెజార్టీతో గెలిపించండి...

–మన గడ్డంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం: మాజీ సర్పంచ్

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**



నారాయణ పేట జిల్లా మక్తల్ మండలం గడ్డంపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సవరమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామంలోని మహిళలు యువకులు,గ్రామ పెద్దలు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి సవరమ్మ వార్డ్ మెంబర్లతో కలిసి గడపగడపకు వెళ్లి మహిళా మణులకు బొట్టుపెట్టి తప్పకుండా ప్రతి ఒక్కరూ తనకు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఓటర్లను కోరారు. గడ్డంపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సవరమ్మకు పలు వార్డులలో ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ త్రివేణి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలనలో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మన స్థానికుడు కావడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటే



గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చు కాబట్టి మన గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సవరమ్మకు కేటాయించిన కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు,మాజీ సర్పంచ్ త్రివేణిజ్ఞానేశ్వర్,మాజీ ఉప సర్పంచ్ సౌరన్న, రామాంజనేయులు, గుండప్ప,నాగేష్ ,రాయప్ప అయ్యప్ప,అనిత, చక్రవర్తి, డబ్బుల వెంకటేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:** అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండలం బీచుపల్లి గురుకుల స్కూలు కాలేజీ విద్యార్థులకు ఇటిక్యాల మండలం



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ రాధిక వారి సిబ్బందితో కలిసి ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది.620 మంది విద్యార్థులు ఉండగా 122 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేసిన అనంతరం డాక్టర్ రాధిక మాట్లాడుతూ.. విద్యార్థులకు అలర్జీలు జలుబు,దగ్గు, కడుపునొప్పి, ఇలాంటివన్నీ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తెలపడం జరిగింది. అనంతరం విద్యార్థులకు రోగాలు రాకూడదు అంటే హ్యాండ్ వాష్ చేసుకోవాలి పరిశుభ్రమైనటువంటి దుస్తులు వేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సూపర్వైజర్ వెంకటేష్,హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్,బీచు పల్లి సబ్ సెంటర్ ఏఎన్ఎంలు ఎం లక్ష్మి,అనిత బిచుపల్లి సబ్ సెంటర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యకర ఆహారంపై అవగాహనతో ఫుడ్ ఫెస్టివల్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:సంప్రదాయ ఆధునిక వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ 10వ బెటాలియన్ పోలీస్ యూనిట్ పరిధిలో నిర్వహిస్తున్న సాయుధ చైతన్య స్కూల్ నందు



శుక్రవారం రోజున విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది.వివిధ రకాల ఆరోగ్యకరమైన వంటకాలతో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, సామూహిక చైతన్య భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు విద్యార్థులలోని ప్రతిభను వెలికితీస్తూ వారికి ఆనందాన్ని ఇచ్చే వేదికలుగా పనిచేస్తాయని అన్నారు.ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,సిబ్బందికి కమాండెంట్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ పాణి,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధర్మారావు, నరసింహారాజు,షేక్షావలి స్కూల్ ప్రిన్సిపాల్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జోరు కొనసాగుతోంది...తొలిదశ పంచాయతీ ఎన్నికల్లో ప్రజాభిమానమే విజయానికి కారణం

మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తొలిదశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విస్తృత ప్రజామద్దతు లభించిందని డీసీసీ అధ్యక్షులు అగంపల్లి సంజీవ్ ముదిరాజ్ ప్రకటించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలనే ఆశతో ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించారని తెలిపారు. "ప్రజలు చూపిన అభిమానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు," అని పేర్కొన్నారు. కొన్ని చోట్ల పార్టీ అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో పోటీ చేయడంతో స్వల్ప తేడాతో ఓటములు సంభవించాయని చెప్పారు.లోటుపాట్లను గుర్తించి రాబోయే రోజుల్లో సరిచేసుకుంటామని, నాయకులు%-%కార్యకర్తల మధ్య సమన్వయంతో ముందుకు సాగుతామని నమ్మకం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు డబ్బు పంపిణీకి దిగిపోయి కొన్ని చోట్ల విజయం సాధించాయని సంజీవ్




ముదిరాజ్ ఆరోపించారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో రాజకీయాలను పక్కన పెట్టి, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను మరింత భారీ మెజార్టీలతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అవేజ్, నాయకులు బాలస్వామి, ప్రవీణ్‌కుమార్, చందుయాదవ్, రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకంతో నాకు ఓటు వేస్తే అభివృద్ధి చేసే బాధ్యత నాది

–కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కలాల్ రాజేందర్ గౌడ్

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** నారాయణ పేట జిల్లా మక్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కలాల్ రాజేందర్ గౌడ్ జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథన్ గోడ్ గ్రామంలోని ఎస్సీ వాడలో మంథన్ గోడ్ గ్రామ



పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కలాల్ రాజేందర్ గౌడ్ తన కేటాయించిన బ్యాట్ గుర్తును ఓటర్లకు చూయిస్తూ తనకు ఓటు వేసే బాధ్యతను ప్రజలు తీసుకొని బ్యాడ్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే కాలనీలను అభివృద్ధి చేసే బాధ్యత తనదంటూ ఓటర్లకు హామీ ఇస్తూ జోరుగా ఇంటిటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సి వాడలోని డ్రైనేజీ ,సిసి రోడ్లు,వాటర్ సమస్య తోపాటు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం వితంతువులకు పించన్లు గెలిచిన వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికార పార్టీకి ఓటేద్దము మంథన్ గ్రామ అభివృద్ధికి పాటుపడదాం అనే నినాదంతో



ప్రజల ముందుకు వెళుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ఎస్సీ వాడ ప్రజలు పాల్గొన్నారు.

## తిరుమలాయపల్లిలో కాంగ్రెస్‌కు వెన్నుపోటు

**- 8 మంది నాయకులపై సస్పెన్షన్ సిఫార్సు**

**రాయపర్తి , డిసెంబర్ 12 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని తిరుమలాయపల్లి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వశపాక ఎల్లయ్య ఓటమికి కారణమైన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పెద్ద కలకలం రేపుతున్నాయి. గ్రామ కాంగ్రెస్ నేతలు కీలక నిర్ణయం తీసుకుంటూ,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు 8మందిని పార్టీకి వెన్నుపోటు పొడిచినవారిగా గుర్తించారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశంలో జనుగు రత్నాకర్ రెడ్డి,బండి కుమారస్వామి, బండి రమేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గోగుల రమణాకర్ (సోషల్ మీడియా కోఆర్డినేటర్) వశపాక మహేందర్, గజవెల్లి శేఖర్, ఉప్పల శివ,వశపాక రాజుపార్టీ అధికారిక అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేశారని మండిపడ్డారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, పార్టీకి నష్టం చేస్తే ఎవ్వరికీ రక్షణ లేదు అనే సందేశంతో సస్పెన్షన్ సిఫార్సు వినతి పత్రాన్ని నేరుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి పంపించారు.

## బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి



మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, డిసెంబర్ 12, (ప్రజాజ్యోతి) :** సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు.. శుక్రవారం కామారెడ్డిపల్లి, వెల్లంపల్లి, పోచారం, అలియాబాద్ గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల వారిగా నియమించిన ఇంచార్జులు అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఓటరుని కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను వివరించాలని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ చేసిన అభివృద్ధికి ప్రజలకు గుర్తుచేయాలి.గత రెండేళ్లలో రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సాదారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడ అమలుచేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకోసం వస్తె నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఓటమి భయంతో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటువేయకుంటే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఆపేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. వారి బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని ప్రజలకు అండగా ఎల్లప్పుడూ బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**నర్సంపేట డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముఠాగా ఏర్పడి తండాల్లో మట్టి మాఫియా చేస్తున్నారు. ఏజెన్సీ తండలలో, గిరిజనుల హక్కులను కలరాస్తున్నా ఎమ్మెల్యే. మట్టి మాఫియాకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేకు స్థానిక ఎన్నికల్లో ఓటమి రుచి చూపించాలి. గిరిజనులకు పోడు భూములకు పట్టాల ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు సర్పంచులను అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని తండావాసులను కోరిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట రూరల్ మండలంలోని ఇటుకలపెల్లి, ఏనుగల్ తండా, ముత్యాలమ్మ తండా, రాజుపేట,ఆకుల తండా గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మండల ఎన్నికల కన్వీనర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు విలువపై అవగాహన ర్యాలీతో విద్యార్థుల సందేశం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లాకేం ద్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెం పొందించే లక్ష్యంతో బ్రిలియంట్ గ్రామర్, వివేక వర్ధిని హై స్కూల్ విద్యార్థులు శుక్రవారం చేపట్టిన అవగాహన ర్యాలీ స్థానికుల దృష్టిని ఆకర్షించింది. “అన్నలారా.. అక్కలారా.. ఓటును అమ్ముకోవద్దు”, “ఓటు ప్రాధాన్యత తెలుసుకోండి” వంటి నినాదాలతో ప్రధాన వీధుల్లో సాగిన విద్యార్థులు ఓటు హక్కు విలువను ప్రజలకు గుర్తుచేశారు. బాధ్యతాయుత ఓటింగ్,ఎన్నికల్లో డబ్బు- ప్రలోభాలకు లొంగరాదు, నైతిక ఓటింగ్‌తోనే మంచి పాలన సాధ్యమనే సందేశాలను వారు ప్లకార్డుల ద్వారా తెలియజేశారు. ప్రజాస్వామ్యం పట్ల చిన్న వయసులోనే అవగాహన పెంపొందితే దేశ భవిష్యత్తు మరింత దృఢంగా నిలుస్తుందనీ, యువత సంస్కారవంతమైన ఓటరు వర్గాన్ని తీర్చిదిద్దగలదని స్కూల్ యాజమాన్యం సంతోష్ పేర్కొన్నారు. ముందుగా తమ ఇంట్లో పెద్దలకు ఓటు వేయాలన్న బాధ్యతను గుర్తుచేయాలని విద్యార్థులు పిలుపునివ్వడం విశేషం.సమాజంలో సానుకూల మార్పు ఒక్క ఓటుతోనే ప్రారంభమవుతుందని వారు స్పష్టం చేశారు. ఈ వినూత్న ర్యాలీకి స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు చిర్ర నరేష్ గౌడ్, ముద్దం సంతోష్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ ఎస్ఎన్.హరి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యం

**- ఎమ్మెల్యే రేవూరితోనే పరకాల అభివృద్ధి - పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**

**ఆత్మకూరు, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయితీలు ఆదర్శంగా అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ సర్పంచులను గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్లో విలేకరుల సమావేశంలో యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అధికార పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటేనే రాష్ట్ర నిధులు, ఎమ్మెల్యే కోట నిధులు పుష్కలంగా వస్తాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ,ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు సన్న బియ్యం



వంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొనియాడారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకువెళ్లి ఓట్లను అడగాలని పిలుపునిచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితోనే నియోజకవర్గంలోని గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి జరుగుతాయని అన్నారు. అలాగే చదువుకున్న యువతి యువకులకు ఉపాధి శిక్షణతో పాటు ఉద్యోగాలు కల్పించే విధంగా భరోసానిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని కొనియాడారు. టిఆర్ఎస్ గత పది సంవత్సరాల్లో జరిగిన దోపిడీని దౌర్జన్యాలను ప్రజలకు తెలియజేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేస్తే బూడిదలో పోసిన పన్నీరుల మిగిలిపోతాయి అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు, యువకులు, మేధావులు, ఉద్యోగులు ఒకసారి ఆలోచించి అధికార పార్టీ కాంగ్రెస్ సర్పంచిని గెలిపించుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో గ్రామాలు కళకళ లాడుతాయన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## 14వ తేదీన పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు - నిశ్శబ్ద కాలం అమలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం (ఈ నెల 14వ తేదీన) పోలింగ్ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమలు అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో రెండవ విడత జనగాం, నర్మేట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలంలో జరిగే ఎన్నికల సందర్భంగా ఆదివారం (ఈ నెల 14వ తేదీన) పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో, పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

శుక్రవారం సాయంత్రం 5:00 గంటల నుండి ఆదివారం మధ్యాహ్నం 1:00 గంటల వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది తెలిపిన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించిన్నట్లు తెలిపారు. ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా, సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 -సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రశాంతంగా మొదటి విడత ఎన్నిక

**- రెండవ, మూడవ విడత ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**- టీమ్ వర్క్‌తో సజావుగా ఎన్నికలు**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** వివిధ శాఖల అధికారుల టీమ్ వర్క్ తో మొదటి విడత ఎన్నికల ను సజావుగా ముగిసిందని, ఈ నెల 14, 17 వ తేదీన జరిగే రెండు, మూడవ విడత ఎన్నికలను కూడా అదే రీతిలో జరిగేలా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రెండవ, మూడవ విడత ఎన్నికల నిర్వహణ మీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, ఇతర పోలింగ్ అధికారులతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ, మూడవ విడత పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సరిగ్గా నిర్వహించాలని, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని, ఓటింగ్ కి సంబంధించి ఇచ్చే నివేదిక లన్ని పూర్తి సమాచారం తో ఉండాలన్నారు. వార్డ్, సర్పంచ్ ఎన్నికకు సంబంధించిన బ్యాలట్ పేపర్ రెండిటిని ఓటర్లు బ్యాలట్ బాక్స్ లో వేయాలని, అలాగే రెండింటి మీద స్వస్తిక్ గుర్తును ఇంక్ తో పూర్తిగా అంటించి ఓటర్లు పెట్టాలన్నారు. ఈ అంశం మీద అక్కడ ఉండే పోలింగ్ అధికారులు ఓటర్లకు తెలియజేయాలన్నారు. పోలింగ్ అయిపోగానే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్తగా జరగాలని, వేగవంతంగా జరిగేందుకు అవసరమగు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే అయిపోవాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలన్నారు.

## రాయపర్తి మండలంలో సర్పంచులుగా ఎన్నికైన అభ్యర్థుల జాబితా

**రాయపర్తి,డిసెంబర్ 12 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడతలో సర్పంచులుగా ఎన్నికైన వివిధ పార్టీల అభ్యర్థుల జాబితా ఈ విధంగా ఉంది.

1)ఆరెగూడెం బల్లకారి యాకయ్య (బీఆర్ఎస్), 2)అవుసల కుంట తండా హలావత్ సోమ్లానాయక్. (కాంగ్రెస్), 3)బాలాజీనగర్ భూక్యా మోహన్(ఏకగ్రీవం కాంగ్రెస్), 4)బాల్నాయకండా భూక్యా శ్రీదేవి(ఏకగ్రీవం కాంగ్రెస్), 5)గణేష్ కుంటతండా మునావత్ ˘వి(కాంగ్రెస్), 6) జెతురామ్ తండ గుగులోతు స్వప్న (కాంగ్రెస్), 7)బంధనపల్లి గుగులోతు ఆంత్రి(బీఆర్ఎస్), 8)బురహనపల్లి సూదుల ఉమాదేవేందర్ (రెబల్ స్వతంత్ర), 9)దుబ్బతండా దేదావత్ గోపాల్ (కాంగ్రెస్), 10) ఎర్రకుంటతండా గుగులోతు బుజ్జమ్మ (బీఆర్ఎస్), 11)గన్నారం గద్దం విజయ (బీఆర్ఎస్), 12)జగన్నాదపల్లి. బద్దం. సుగుణమ్మ (కాంగ్రెస్), 13)జయరాం తండా(కె) లావుడ్యా శిల్ప (బీఆర్ఎస్), 14)జయరాంతండా(ఎస్) గుగులోతు రమేష్(బీఆర్ఎస్), 15) జింకు రాంతండా గుగులోతు స్వప్న (కాంగ్రెస్), 16)కాట్రపల్లి రాపాక పద్మ (బీజేపీ), 17) కేశవపురం గుజ్జ సుధాకర్ (కాంగ్రెస్), 18)కిష్టాపూర్ కొండం రంగారెడ్డి (ఏకగ్రీవం స్వతంత్ర), 19) కాట్రపల్లి వంగా ఎల్లమ్మ (కాంగ్రెస్), 20)కొండాపూర్ కనుకుంట్ల మంజుల (కాంగ్రెస్), 21) కొండూరు రాయిని యాకన్న (కాంగ్రెస్), 22)కొత్తూరు కందికట్ల స్వపు (కాంగ్రెస్), 23)మహ బూబ్నగర్. పెండ్లి మహేందర్‌రెడ్డి (కాంగ్రెస్), 24)మొరిపిరాల పెద్దగాని నాగరాజు(ఏకగ్రీవం స్వతంత్ర), 25)మైలారం చిర్ర వేణు(కాంగ్రెస్), 26)ఊకల్ బానోతు. లాలీ (కాంగ్రెస్), 27)పానీష్ తండా భూక్యా బుల(కాంగ్రెస్), 28)పన్యానాయక్ తండా. నేతావత్ హిరాణి (కాంగ్రెస్), 29)పెర్కవేడు తీగల సాయిలు (కాంగ్రెస్), 30)పోతురెడ్డిపల్లి గిరికత్తుల ఎల్లయ్య (ఏక గ్రీవం కాంగ్రెస్), 31)రాగన్నగూడెం. ఆకుల శోభ (కాంగ్రెస్), 32సన్నూరు బిస్సుపాక రజిత (బీఆర్ఎస్), 33)సూర్యతండా మునావత్ ఖాన్న(ఏక గ్రీవం కాంగ్రెస్), 34)తెట్టెకుంట తండా ఇస్లావత్ సంతోష్ నాయక్ (బీఆర్ఎస్), 35)తిర్మలాయపల్లి బరిగెల బాబు (బీఆర్ఎస్), 36) వెంకటేశ్వరపల్లి. సంకినేని సారయ్య (కాంగ్రెస్), 37)రాయపర్తి. గారె సాహెంద్ర (స్వతంత్ర), 38)శివరాంపురం శీలం హేమంత (కాంగ్రెస్), 39)వాంకుడోతుతండా వాంకు డోతు దేవేందర్, (కాంగ్రెస్), 40)గట్టికలు చెవ్వ హేమలత (కాంగ్రెస్).

## నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడు

**- కష్టజీవుల పక్షపాతి కామ్రేడ్ సోమ రాజన్న**

**నర్సంపేట డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** కష్టజీవుల నాయకుడు, ఎంసిపిఐ (యు) సీనియర్ నేత కామ్రేడ్ సోమ రాజన్న 11వ వర్ధంతిని నా చినపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో కామ్రేడ్ సోమ రాజన్న నాయకత్వంలో అనేక



ప్రజా ఉద్యమాలు నిర్వహించారని ప్రజా సమస్యల ఏజెండాగా పీడిత ప్రజల కోసం తన తుది శ్వాస వరకు పోరాడారని అన్నారు. నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడిగా నేటి తరానికి ఆదర్శంగా నిలిచాడు అన్నారు.అవినీతి అధికారులను గడగడలాడించిన గొప్ప దీశాలి అని, స్వార్థం అంటూ ఎరగని ఆదర్శప్రాయుడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడుతామని ప్రజల కొరకు ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, కనకం సంధ్య, డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, బత్తిని కుమారస్వామి, ఏఐఎఫ్డిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గూడ సాయిరాం, పెండ్యాల లలిత, ఈక యమున, రాజమణి కోమల తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట రూరల్ మండలంలోని కమ్మపల్లి, దాసరపల్లి, గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ దాసరిపల్లి, చంద్రయ్యపల్లి, కమ్మపల్లి, బానోజీపేట గ్రామాలలో పండించే సపట మిర్చికి జి ఐ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన.. నర్సంపేట పట్టణం నుండి మాదన్నపేట గ్రామం డబుల్ రోడ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు(టీయుఎఫ్‌డిసిఓ) నుండి నిధులు ఇచ్చిన,రెండు సంవత్సరాలుగా పనులను ఆపినా ఎమ్మెల్యే రెండు సంవత్సరాలుగా గ్రామాలను పట్టించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం.. గ్రామాల అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని ఎమ్మెల్యే,సర్పంచ్ ఎన్నికలలో ఓట్లు వేయమని అడుగుతున్నాడు.. వార్డు సభ్యులు, సర్పంచ్ ఎన్నికలకు ముఖ్యమంత్రితో ప్రచారం నిర్వహించినా ఎమ్మెల్యే,పల్లెప్రగతితో గ్రామాలను, తండాలను, అబివృద్ధి చేసిన కెసిఆర్ ప్రభుత్వం పల్లె





ప్రకృతివనలు, శ్మశాన వాటికలు,సీసీ రోడ్లు, పల్లె దవాఖానలు, గ్రామాసిబ్బందితో పారిశుద్ధం గ్రామాలలో మౌలిక వసతులను సంపూర్ణంగా అందుబాటులోకి తెచ్చాన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి గ్రామాల అభివృద్ధికి నేను తెచ్చిన ఎస్డిఎఫ్ ప్రత్యేక నిధులను ఎమ్మెల్యే రద్దు చేసిండు,కాంగ్రెస్ పార్టీకి ఓట్లు ఎందుకు వేయాలో ఎమ్మెల్యేను ప్రజలు నిలదీయాలి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల ఎన్నికల కన్వీనర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయపర్తి సర్పంచిగా ఎన్నికైన గారే సహేంద్ర బిక్షపతికి అభినందనలు

**అంబేద్కర్ వాది, దళిత రత్న అవార్డు గ్రహీత అయిత సంపత్**



**రాయపర్తి డిసెంబర్ 12 ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేసి 1051 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన గారె సహేంద్ర బిక్షపతి కి శుభాకాంక్షల మరియు నూతన పంచాయతీ పాలక మండలి సభ్యులుగా ఎన్నికైన అందరికీ అభినందనలు అని అంబేద్కర్ వాది. సామాజిక కార్యకర్త దళిత రత్న అవార్డు గ్రహీత ఐత సంపత్ అన్నారు. రాయపర్తి సర్పంచిగా గారె సహేంద్ర బిక్షపతి ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం రాయపర్తి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు ఆదర్శంగా, అండగా నిలిచి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విజయం సాధించాలని కోరుతున్నాము అని తెలిపారు.

## 420 హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి





మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట రూరల్ మండలంలోని బో జ్యానాయక్ తండ, బానోజీపేట, చంద్రయ్యపల్లి గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించినా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. రైతులకు రైతు భరోసా పెంచలేదు. యాసంగి వడ్లకు బోనస్ ఇవ్వలేదు రైతులకు సరిపడ యూరియా ఇవ్వలేదు వృద్ధులకు పెన్షన్ పెంచలేదు మహిళలకు రుల 2500 మహాలక్ష్మి పథకం అమలు ఇవ్వలేదు..తులం బంగారం ఇవ్వలేదు.. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు విద్యార్థినీలకు స్కూటీలు ఇవ్వలేదు. రెండేండ్లుగా నియోజకవర్గాన్ని అభివృద్ధిని అడ్డుకున్నా కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మండల ఎన్నికల కన్వీనర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు ,గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యక్షగాన రంగస్థలం నుంచి ప్రజాపాలన వేదికకు సర్పంచ్ గా కళాకారుడు తప్పట్ల ఎల్లయ్య ఘన విజయం

**తుంగతుర్తి, డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి):**
యక్షగాన వేదికపై పాత్రలతో ప్రేక్షకులను అలరించిన కళాకారుడు, ఇప్పుడు ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ బాధ్యతలు చేపట్టారు. కళా




సేవతో పాటు ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఆయనను ఎన్నికల రంగంలోనూ విజయవంతుడిని చేసింది. గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలోని వెంపటి గ్రామ సర్పంచ్ గా తప్పట్ల ఎల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...రంగ స్థలంలో నైపుణ్యం, ప్రజలతో ఉన్న అనుబంధం, గత పదేళ్లలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ చేసిన అభివృద్ధి ఈ విజయానికి ప్రధాన కారణమని అన్నారు. గ్రామాభివృద్ధి, కళాసంస్కృతి ప్రోత్సాహం, యువతకు అవకాశాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని కొత్త సర్పంచ్ వెల్లడించారు. అన్ని పార్టీల నాయకుల సలహా సూచనలతో గ్రామస్తుల సహకారంతో ఈ గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నాకు ఇంత మెజార్టీ ఇచ్చి గెలిపించిన వెంపటి ప్రజానీకానికి పేరుపేరునా పాదాభివందనాలు తెలిపారు.

## అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సుడిగాలి పర్యటన

**గుండాల, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**
స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం జిల్లా నాయకులతో కలిసి పలు గ్రామాలలో



సుడిగాలి పర్యటన నిర్వహించారు. ప్రచారం ముగింపు దశకు చేరుతున్న వేళ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆయన చేసిన ఈ పర్యటనకు గ్రామాల్లో విశేష స్పందన లభించింది. గుండాల మండలంలోని సీతారాంపురం, గురుజుబావి, కొమ్మాయిపల్లి, మరిపడిగ, మాసాన్ పల్లి, వెల్మజాల, రామారం, బ్రాహ్మణపల్లి, సుద్దాలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే ఐలయ్య పాల్గొని జనాలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న విస్తృత సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన ఆయన, ప్రతి గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై హామీలు ఇచ్చారు. "గత ప్రభుత్వంలా మాటల ప్రభుత్వం కాదు%౦% మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం. ఇప్పటికే ఆరు హామీలను పక్కాగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే" అని ఐలయ్య స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధి మరింత వేగం పట్టాలంటే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ బలపడాలని, అందుకోసం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మాటూరూ అభివృద్ధికి కాంగ్రెస్ ముందు

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జన్నె సిద్ధులు

**ఆలేరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి :**
స్థానిక ఎన్నికలలో భాగంగా మాటూరు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ



ముందుండి పనిచేస్తదని అందుకు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జనే సిద్ధులు అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ఓటు వేసి సర్పంచిగా ఆశీర్వదించినట్లయితే గ్రామంలో మంచినీటి సమస్య ఉండకుండా చూస్తానన్నారు. పార్టీలకు అతీతంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుంటునన్నారు. అందుకు ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, మహేష్, గణేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో స్టీరింగ్ నుంచి గ్రామ స్టీరింగ్ వరకు సర్పంచ్‌గా చరిత్ర సృష్టించిన ఆటో డ్రైవర్

### జనరల్ స్థానంలో సర్పంచ్ గా ఎన్నికైన దళిత బిడ్డ కలకోట్ల మల్లేష్

**తుంగతుర్తి, డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి):**
సాధారణ ఆటో డ్రైవర్ గా ప్రజలకు సేవ చేస్తూ వచ్చిన ఆయన, ఇప్పుడు గ్రామానికి నాయకుడయ్యారు. ప్రజల నమ్మకం, గౌరవం, ఆప్యాయం ఓట్ల రూపంలో వ్యక్తమవడంతో సర్పంచ్ పదవిని గెలుచుకున్నారు. గురువారం జరిగిన సాధారణ ఎన్నికల్లో మండల పరిధిలోని సంగెం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కలకోట్ల మల్లేష్ జనరల్ స్థానం అయినా దళిత బిడ్డ ఘనవిజయం సాధించారు.
సందర్భంగా సర్పంచ్ గా గెలుపొందిన మల్లేష్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ...14 సంవత్సరాలుగా ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ గత ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి 16 ఓట్లతో ఓడిపోయినప్పటికీ గ్రామంలో ఉన్న సమస్యలపై గ్రామస్తుల సహకారంతో వాటి పరిష్కారానికి ఎంతో కృషి చేశానని తెలిపారు. ప్రజా సేవలో కొనసాగుతూ నేడు జనరల్ స్థానం అయినప్పటికీ దళిత బిడ్డగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ నాకు అవకాశం ఇచ్చి గ్రామానికి పంపిస్తే ఈ గ్రామ ప్రజలు ఒక బిడ్డగా నన్ను ఆదరించి మంచి మెజార్టీ తో గెలిపించారని అన్నారు. వారందరికి నేను జీవితాంతం రుణపడి ఉంటాను తెలిపారు.



రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల మధ్యే తిరిగిన నాకు గ్రామస్థుల సమస్యలు బాగా తెలుసనీ ఎమ్మెల్యే సహకారంతో ఈ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రతి ఇంటి సమస్యల పరిష్కారం తన లక్ష్యమని కొత్త సర్పంచ్ తన మొదటి స్పందనలో తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మారగాని వెంకటయ్య, సీనియర్ నాయకులు గౌతమ్ రెడ్డి, మహేందర్, వెంకట్ రెడ్డి, సైదులు, లింగన్న, రవి, మధు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**పేదవానిని ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా**

**మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేయండి**

**బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కమిలి నాగార్జున నాయక్**

**దేవరకొండ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**
ఒక పేదవానిగా గ్రామాభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కమిలి నాగార్జున అన్నారు. గ్రామంలో



విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు.గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానన్నారు. ప్రజలు నమ్మకాలతో తనను అభ్యర్థిగా ముందుకు నడిపిస్తున్నారని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

**మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకే వేయండి**

**అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం ఆంజనేయులు యాదవ్ 4 వార్డ్ తిమ్మాపురం**

**దేవరకొండ, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి )**




కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తిమ్మాపురం గ్రామ4వ వార్డు అభ్యర్థి నీలం ఆంజనేయులు యాదవ్ తన వార్డుకు సంబంధించిన ప్రజలు గెలిపించాలని గ్రామంలో ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. వార్డు సంబంధించిన సమస్యలను గ్రామంలోని సమస్యలను పై స్థాయిలోకి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల్లో మమేకమై ప్రజలకు తోడుగా ఉంటూ గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. తమ వార్డు ఓటర్లు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదిస్తారని నమ్మకంతో ముందుకెళ్తున్నానని తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీతారాంపురం గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం..సర్పంచ్ అభ్యర్థి కాలి పద్మ వెంకన్న

### 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**గుండాల, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**
సీతారాంపురం గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంపూర్ణ సహకారంతో పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కాలి పద్మ వెంకన్న తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ 'ఉంగరం' గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కాలి పద్మ వెంకన్న మాట్లాడుతూ సీతారాంపురం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయిస్తానని యువత కోసం క్రీడా ప్రాంగణం అభివృద్ధి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు గ్రామంలో కొత్త వాటర్ ప్లాంట్ స్థాపన ప్రధాన వీధుల్లో సిసి రోడ్లు, మోరీలు, వీధి దీపాల ఏర్పాటు గ్రామ భద్రత కోసం సిసి కెమెరాల ఏర్పాటు మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్త పైపులైన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతగా తీసుకుని అమలు చేస్తానని హామీ ఇచ్చారు. సీతారాంపురం అభివృద్ధి దిశగా ప్రజల ఆశలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా**

**మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేయండి**

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర శ్రీను నాయక్**

**దేవరకొండ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**
గ్రామాభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొర్ర శ్రీను నాయక్ అన్నారు. పాత్రావత్ తండా



టి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు.గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానన్నారు. ప్రజలు నమ్మకాలతో తనను అభ్యర్థిగా ముందుకు నడిపిస్తున్నారని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన ను అత్యధిక మెజార్టీతో ఉంగరం పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి మండలంలోని సర్పంచులు

**నార్కట్ పల్లి, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి):**
నార్కట్ పల్లి, మండలంలోని సర్పంచుల వివరాలు: నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్( కాంగ్రెస్), ఎల్లారెడ్డిగూడెం – ఎల్లెందుల కిట్టు( కాంగ్రెస్), చెరువుగట్టు – నేతకాని కృష్ణయ్య ( కాంగ్రెస్), బ్రాహ్మణ వెల్లంల – చిరుమర్తి ధర్మయ్య ( కాంగ్రెస్), అమ్మనబోలు – కొంపెల్లి సైదులు ( కాంగ్రెస్), జక్కలి పరమేష్ – ఔరవాణి( కాంగ్రెస్), చిన్న తుమ్మలగూడెం – బాత్క మణెమ్మ ( కాంగ్రెస్), చిప్పలపల్లి – బండ అంజి రెడ్డి( కాంగ్రెస్ ), గోపలాయపల్లి – మచ్చ జయసుధ ( కాంగ్రెస్), జువ్వి గూడెం – చింత అనిల్ కుమార్( కాంగ్రెస్), మాధవ ఏడవల్లి – కందగట్ల యాదిరెడ్డి ( కాంగ్రెస్), నెమ్మాని – కర్నాటి వెంకన్న( కాంగ్రెస్), షాపల్లి – ఏర్పుల మంజుల ( కాంగ్రెస్), తిరుమలగిరి– బోడ సత్యనారాయణ( కాంగ్రెస్), ఏనుగుల దొరి – రేగట్టే రజిత ( కాంగ్రెస్), దాసరి గూడెం – ఉప్పల వెంకటరెడ్డి ( కాంగ్రెస్), అక్కినపల్లి – చీర బోయిన నవ్య ( కాంగ్రెస్ రెబల్), మాండ్ర – దొండ రమేష్( కాంగ్రెస్ రెబల్ ), తొండలవాయి – చింత ప్రత్యూష ( కాంగ్రెస్ రెబల్ ), బాజకుంట– పల్ల గొర్ల నాగరాజ్ ( ఇండిపెండెంట్ ), పల్లెపాడు – సంగిశెట్టి రమణ ( సిపిఐ ), బెండలపాడు – ఒంగోలు పార్వతమ్మ ( బి ఆర్ ఎస్ ), కొండపాకన గూడెం – దాసరి మల్లేష్( బి ఆర్ ఎస్ ), నక్కలపల్లి – చిన్నెటి సత్తయ్య ( బి ఆర్ ఎస్ ), పోతినేనిపల్లి – ప్రజ్ఞ పురం ఉమా ( బి ఆర్ ఎస్ ), షేరు బావి గూడెం – బత్తుల అనంతరెడ్డి ( బి ఆర్ ఎస్ ), ఏపీ. లింగోటం – పనస సరోజ ( బి ఆర్ ఎస్ ), చిన్న నారాయణపురం – మెరుగు అనిత ( కాంగ్రెస్), చౌడంపల్లి– గంట స్వాతి ( విఆర్ఎస్ ) ఈ గ్రామాల సర్పంచులు నూతనంగా ఎన్నికయ్యారు.

## జనవరి 31న చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

**యాదగిరిగుట్ట డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):**
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో వైదిక ప్రచారం ధార్మిక ప్రచారంలో భాగంగా వచ్చే సంవత్సరం జనవరి 31న వ్యాస పూర్ణిమ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు ప్రవచనల కార్యక్రమం ఉంటుందని ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ మేరకు టెంపుల్ ఈవో కోటేశ్వరరావు ను శుక్రవారం కలిసి ప్రవచన కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. కావున భక్తులంతా ఈ కార్యక్రమాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు.



## ఓటు వేసి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందుల స్వామి**

**ఆలేరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి:**



స్థానిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందుల స్వామి ఓటర్లను కోరారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి జరగాలంటే ఉంగరం గుర్తుపై ఓటు వేయాలన్నారు. గ్రామాల అభిరుచి కోసమే కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్కయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ, దడిగా నవనీత పరశురాములు, యేసయ్య, నర్సింలు, సిద్ధులు ,సమయ, మల్లికార్జున్ ,వెంకటేష్ ,స్వామి ,నాగేష్ ,రాజయ్య, మంజుల ,మల్లమ్మ, భాగ్యమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ గా గెలిపించండి

**మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకే వేయండి**

**బుల్లి గుట్ట తండా 8వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రత్నవాత్ దేవోజి నాయక్**

**దేవరకొండ, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి )**
టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బొల్లిగుట్ట తండా 8వ వార్డు అభ్యర్థి రత్నవత్ దేవోజిని తన వార్డుకు సంబంధించిన ప్రజలు గెలిపించాలని ఓటర్లను



అభ్యర్థించారు. వార్డు సంబంధించిన సమస్యలను గ్రామంలోని సమస్యలను పై స్థాయిలోకి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. తండాలలో చాలామందికి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు మొదటిసారి వార్డు మెంబర్గా పోటీ చేసినప్పుడు ఓటర్లు తనను ఎంతో ఆదరించారని అదే మాదిరి ఈసారి కూడా ఆదరించి ఆశీర్వదిస్తారని నమ్మకంతో ముందుకెళ్తున్నానని తెలిపారు.

## గ్రామ అభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తా

**అధిక సంపాదన ఆశ లేదు**

**గ్రామ అభివృద్ధి లక్ష్యం**

**ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**వైదోని వంపు సర్పంచ్ అభ్యర్థి నల్లగాసు కృష్ణయ్య**

**దేవరకొండ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**
గ్రామాభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని,



ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నల్లగాసు కృష్ణయ్య అన్నారు. గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు.గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానన్నారు. ప్రజలు నమ్మకాలతో తనను అభ్యర్థిగా ముందుకు నడిపిస్తున్నారని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## విద్యుత్ భద్రతపై రైతులకు అవగాహన కార్యక్రమం

– విద్యుత్ శాఖ – రైతు పొలం బాట



జక్రాన్‌పల్లి , డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి ) జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో విద్యుత్ భద్రత పై రైతులకు అవగాహన కల్పించుట కొరకు విద్యుత్ శాఖ అధికారులు రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి %ూూజు% ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యుత్ స్తంభాల వద్ద , మోటర్ స్టార్టర్ బాక్స్ బిగించేటప్పుడు జాగ్రత్తలు వహించడం ట్రాన్స్ఫార్మర్ వద్ద ఏమైనా మరమ్మత్తులు ఉంటే గ్రామ లైన్మెన్ తో చేయించుకోవాలని విద్యుత్ మరమ్మత్తులు చేసేటప్పుడు విద్యుత్ అంతరాయానికి రైతులు , గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో %ూూ×% భాస్కర్ , గ్రామ లైన్మెన్ శివ ఉత్తేజ్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నా జీవితం మా గ్రామానికి అంకితం.. కవిత సేవలల్ నాయక్



ధర్పల్లి: డిసెంబర్/ 12 (ప్రజాజ్యోతి) ధర్పల్లి మండల్ మద్రయి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాదావత్ కవిత సేవలాల్ నాయక్ తమ ప్రచారంలో ముందుగా కుల దైవమైన పెద్దమ్మ గుడి లొ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలుపెట్టారు అందులో భాగంగా ప్రధాన వీధుల గుండా సర్పంచ్ అభ్యర్థి కవిత భర్త సేవలల్ కలిసి ప్రతి ఒక్కరికి తాను చేయబోయే పనుల గురించి వివరిస్తూ బ్యాట్ గుర్తుకు ఓటేసి తన భార్య అయిన బాదావత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ప్రచారంలో భాగంగా తనను వసర్పంచిగా గెలిపిస్తే కొత్తగా ఇంటి నిర్మాణానికి అనుమతి ఉచితం, గుడి చుట్టూ గ్రీన్ పార్క్ ఏర్పాటు చేస్తాను, గ్రామ ప్రజలందరికీ మంచినీటి సౌకర్యం కల్పిస్తాను, గ్రామంలో ఏ కుటుంబంలోనైనా ఆడపిల్ల జన్మిస్తే 333 ఆర్థిక సాయం చేస్తాను, గ్రామంలో ఏ కుటుంబంలోనైనా ఆడపిల్ల పెళ్లికి ఆడపడుచు కారణంగా 555 ఆర్థిక సాయం చేస్తాను, గ్రామంలో గల యువకులకు ఆటల కొరకు ప్లేగ్రౌండ్ సౌకర్యం ఏర్పాటు చేస్తాను, ప్రతి సంవత్సరం నాలుగు సార్లు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాను, గ్రామంలో సిసి కెమెరాలో ఏర్పాటు చేస్తాను, తండాలో ఫంక్షన్ హాల్ పూర్తి చేస్తాను, ప్రతి గల్లీకి కరెంట్ పోల్స్ వీధిలైట్లు ఏర్పాటు చేస్తాను, ప్రతి గల్లీకి సిసి రోడ్లు మోరీలు ఏర్పాటు చేస్తాను, గ్రామ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటాను, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందేటట్టు చూస్తాను, నిర్ణితకాలంలో గ్రామసభ నిర్వహించి ప్రతి రూపాయి లెక్కలు చూపిస్తాను, గ్రామంలో వైకుంఠ రథం ఏర్పాటు చేస్తాను, ఇవన్నీ చేస్తూ నా జీవితం గ్రామానికి అంకితం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## శాంతి భద్రతకు భంగం కలిగించే వ్యక్తులను అదుపులో తీసుకోవాలని సిపి ఆదేశాలు: సిఐ వినోద్





ఇందల్వాయి, డిసెంబర్ 12,( ప్రజా జ్యోతి న్యూస్ ): రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం నేటితో ముగియనున్న సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్నతాధికారుల పర్యవేక్షణలో భారీ భద్రత ఏర్పట్లకు రంగం సిద్ధం చేసినట్లు ఎస్సై సందీప్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రాంతాలలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉండడం వలన ప్రజలు ఎవరు కూడా గుంపులుగా గుమికూడడం నిషేధం ఎన్నికల నియమాలను ఎవరైనా ఉ ల్లంఘించినట్లయితే వారిపై చట్టపోరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడునని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సర్కిల్ పరిధిలో రౌడీషీటర్స్ ట్రబుల్ మంగర్స్ శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులను సత్ప్రవర్తన నిమిత్తం బైండో ఓవర్ చేయబడడం జరుగుతుందని అన్నారు. సమస్యఆత్మక ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాస్ పర్యవేక్షణతో పాటుగా రూట్ మొబైల్ పార్టీస్, స్ట్రీకింగ్ ఫోర్సస్, స్పెషల్ స్ట్రీకింగ్ ఫోర్సస్ లతో ప్రత్యేక నిఘా ఉంటుందని ఎవరైనా విజయోత్సవ ర్యాలీలో నిర్వహిస్తే చట్ట పరంగా పఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనపై నమ్మకంతో సర్పంచుల ఎన్నిక

– జిల్లాలో మొదటి విడత కాంగ్రెస్ సాధించిన 184 సర్పంచ్ స్థానాలు

– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాట్పల్లి నాగేష్ రెడ్డి



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 12 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో మొదటి విడతలో 184 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగితే అందులో సుమారు 140 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగింది. ఇది జిల్లా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనపై ఉన్న నమ్మకమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో ప్రజా పాలన అందిస్తూ ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించడం జరిగిందని, ఈ సందర్భంగా సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలుపుతూనే వారి విజయానికి కారకులైన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇల్లులేని పేద ప్రజలకు ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు అందించడం జరుగుతుంది అని, ఇందిదిరమ్మ ఇండ్లు ఇప్పటికే ఎన్నో అందించడం జరిగిందని, కానీ గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ పేరుతో ప్రజల వద్ద కమిషన్లుతీసుకున్నారన్నారు. అదేవిధంగా రైతుల కొరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, సన్నవడ్లకు 500రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందని, రైతు భరోసా పేరుతో ఎకరానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుంది అని, మహిళల కొరకు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, మళ్లీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని బీఆర్ఎస్ పాలనలో ఏ రోజు కూడా రేషన్ కార్డులు అందించలేదు అని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటికి గృహ జ్యోతి పేరుతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగి వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసి పాలనను గాడికి వదిలేసిన వ్యక్తి కెసిఆర్ అని, సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చినప్పుడు 14 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని 10సంవత్సరాలలో %దీ=ూ% ప్రభుత్వం 84 లక్షల కోట్ల అప్పులోకి లాగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఒకపక్క గత ప్రభుత్వం చేసిన రుణాలకు వడ్డీలు కడుతూనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గతంలో ఉన్న ఆరోగ్యశ్రీ, స్కాలర్షిప్, వివిధ కాంట్రాక్టు బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుందని, అదేవిధంగా మహిళల సాధికారత కొరకు వడ్డీ లేని రుణాలు అందించడంజరుగుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డీలు తీసుకునే క్రమంలో కూడా కమిషన్లు తీసుకొని 11.5 రూపాయలకు వడ్డీ తీసుకోవడం జరిగిందని, ఇది కేవలం బీఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి అక్రమాలకు నిదర్శనమేనని వారికి బుద్ధి చెప్పే విధంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లాలో సుమారు 80% సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కైవసం చేసుకుంది అని నగేష్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ , మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పాగంగారెడ్డి , రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ , ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణురాజ్ , సేవదల్ అధ్యక్షుడు సంతోష్ , ఓబీసీ అధ్యక్షుడు రాజ నరేందర్ గౌడ్ , మహమ్మద్ ఈసా ,అబ్దుల్ ఎజాజ్, సాయికిరణ్ , శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మానస శ్రీధర్ ప్రచారం ఉర్రూతలూగింది.





నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 12 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం కొండాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచారం చివరి రోజైనశుక్రవారంమహిళలుపురుషులు భారీగా తరలి వచ్చి గొప్ప ఉత్సాహంతో ర్యాలీ నిర్వహించారు. డప్పుల మోగింపు, నినాదాలతో వాడ వాడ తిరుగుతూ గ్రామం మొత్తం ఎన్నికల ఉ త్సవ రంగులో మునిగిపోయింది. ర్యాలీ సందర్భంగా కత్తెర గుర్తుకు ఓటేసిగెలిపించాలని మానస శ్రీధర్ ప్రజలను కోరుతూ ప్రజాభిప్రాయాన్ని మరింతగా తన వైపు తిప్పుకున్నారు. మానస మాట్లాడుతూ" ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి. కొండాపూర్ గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిలిపి అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా చేస్తాను" అని హామీ ఇచ్చారు. గ్రామానికి అత్యవసరంగా ఉ న్నడ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధిస్ట్రీట్ లైట్ల ఏర్పాట్లుశుద్ధి చేసిన తాగునీటి సౌకర్యాలు రహదారుల మరమ్మతులు ప్రజల సమస్యలకు తక్షణ స్పందనలాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని వెల్లడించారు. ప్రజలతో మానస మాట్లాడుతూ "ఈసారి మార్పుకు ఓటేయండి%ొ% అభివృద్ధి పక్షాన నిలబడండి%ొ% కత్తెర గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి" అని విజ్ఞప్తి చేశారు. ర్యాలీ మొత్తం ఉత్సాహంగా సాగగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రచారానికి మరింత బలం చేకూర్చింది. కాంగ్రెస్ శ్రేణులు గ్రామంతా నినాదాలతోమారుమోగించాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్ల బుచ్చన్న కిషోర్ గౌడ్ సంతోష్ జీవన్ గౌస్ బాషా ఆకుల రమేష్ గ్రామ సంఘ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెండో విడత పోలింగ్ రోజు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి: సిపి



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 12 (ప్రజా జ్యోతి) గ్రామపంచాయతీ ఎన్నికలు రెండవ విడత నిర్వహణలో భాగంగా నిజామాబాదు డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండవ విడత ఎన్నికలు నిజామాబాదు డివిజన్ పరిదిలోజరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య డిచిపల్లి సర్కిల్ కార్యాలయంలో సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ప్రధానంగానిజామాబాదు డివిజన్ పరిధిలో గల సమస్యత్మకమైన అతిసమస్యత్మకమైనటువంటి పోలింగ్ స్టేషన్లను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి , ప్రచారం , గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు వి పి ఓ గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలియజేసారు. ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారుజామునే తమకు కేటాయించి నటువంటి పోలింగ్ బూతు యందు సక్రమమైన విధులు నిర్వహించాలని , ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తము పూర్తి అయ్యేవరకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధినిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న అట్టి సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాదు ఏ.సి.పి రాజా వెంకట్ రెడ్డి , నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ శ్రీ సురేష్ , డిచ్పల్లి సీఐ వినోద్, ధర్పల్లి సిఐ బిక్షపతి, నిజామాబాద్ రూరల్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్, డిచ్పల్లి ఎస్సై ఆసిఫ్ , జక్రంపల్లి ఎస్సై మహేష్, ఇందల్వాయి ఎస్సై సందీప్, మాక్లూర్ ఎస్సై రాజశేఖర్, సిరికొండ ఎస్సై జై రామకృష్ణ, ధర్పల్లి ఎస్సై కళ్యాణి, మోపాల ఎస్సై జెడ్ సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సత్కారం



రాజంపేట డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం మున్నూరు కాపు మ్యాకల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా విజయం సాధించిన దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన ఇమ్రాన్ అలీ,ని సంఘం సభ్యులు అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు మ్యాకల లింబాద్రి, సభ్యులు పటేల్ సాయిబాబా, మ్యాకల రాజులు, మ్యాకల రాంలు, మ్యాకల గణేష్, తొనిగండ్ల బాలయ్య, మ్యాకల నరేష్, మ్యాకల నవీన్, తొనిగండ్ల శంకర్ తదితరులు హాజరయ్యారు. కొత్త బాధ్యతల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

## పోసానిపేట్ గ్రామ నూతన సర్పంచ్‌కి సన్మానం

– మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



రామారెడ్డి డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామం లో సర్పంచ్ ఎలక్షన్ లో బిఆర్ఎస్ నాయకుడు సుద్దాల లింగం స్థానిక సర్పంచ్ ఎన్నికలలో సందర్భంగా సర్పంచ్, వార్డ్ మెంబర్స్, లను మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, కాలభైరవ స్వామి మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, కిరణ్ కుమార్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు టంకరి రవి, టంకరి రాజేందర్, సుతారి సురేష్, పోతుల లింగారెడ్డి,గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఎన్నికలకు రంగం సిద్ధం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,
జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షంలో పూర్తి



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 12. (ప్రజాజ్యోతి) రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా మూడవ ర్యాండమైజేషన్ కలెక్టరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగారెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఎల్లారెడ్డి నియోజక వర్గం లోని నాలుగు మండలాలు లింగం పేట, నాగిరెడ్డి పేట, గాంధారి, ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజక వర్గంలోని మహ్మద్ నగర్, నిజాంసాగర్, పిట్లం 3 మండలాలు మొత్తం 7 మండలాల్లో పోలింగ్ సిబ్బంది యొక్క మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జనరల్ అబ్సర్వర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సిపిఓ, రఘునందన్ ఎస్ ఓ శివకుమార్, జిల్లా పంచాయతీ అధికారి, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గోన్నారు.

## శీర్షిక రేపటి భావి భారత పౌరులు



నిజాంబాద్ రూరల్: డిసెంబర్, 12 (ప్రజా జ్యోతి)

ఏ అమావాస్యలో పుట్టారో కానీ
అదుగు అదుగున అవమానలే

పలకా బలపం పట్టే మాచిట్టి సేతులకు
అడుగు అడుగున కష్టాలే

కొందరికి కన్నవారు వుండి
కొందరికి ఎవరూ లేక
పనికి బానిస అయి
మసివారినహొోములో
మోదమంటే ఎరగనివారు

బడికి వెళ్లాల్సిన వయస్సులో
భుజాన సంచి వేసుకుని
కాగితాలు ఏరుకుంటున్నారు

తల్లిదండ్రులతో హోటల్లో
సంతోషంగా విందు ఆరగించు వయస్సులో
కప్పు సాసర్లు కడుగుతున్నారు

చీవాట్లుఛీదరింపులు
దెబ్బలు వారికి ఇచ్చే సత్కారములు

తిని పడేసిన ఎంగిలి మెతుకులు
వారి విందు బోజనాలు

ఈ పాపం కన్నవారిది
ఈ శాపం మన అందరిది

రాయిని చులకన చేస్తే
తట్టు తాకి కింద పదుతాము

రాయిని సరిఅయిన మార్గంలో పెడితే
గొప్ప శిల్పంగా మారుతుంది

బాలకార్మికులను చులకన చేస్తే
గ్యాంగ్లీడర్ అవుతారు

బాలకార్మికులను అక్కునచేర్చుకుంటే
దేశానికే దిక్సూచి అవుతారు

బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం
బంగారు భవితకు బాటలు వేద్దాం

బాలలకు మంచిరోజులు రావాలని కోరుకుంటూ

రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణా రాష్ట్రం

# గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పనిచేయాలి

- అండగా ఉంటాం.. సమస్యలు పరిష్కరిస్తాం
- ప్రజాపాలన ప్రభుత్వంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు
- నూతన రేషన్ కార్డులు.. సన్న బియ్యం పంపి
- రాష్ట్రానికి ఆదర్శంగా స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం
- మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ ఆధిక్యం
- గెలిచిన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్









**హుస్నాబాద్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భీమదేవరపల్లి, ఎలకతుర్తి మండలాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘనవిజయం సాధించారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గెలిచిన ప్రతినిధులను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సర్పంచ్ లుగా గెలిపించిన గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పని చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటాం గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గాంధీజీ కలలు కన్న విధంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికీ తీసుకొచ్చి పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో మంజూరు చేసిందని రెండవ దశ త్వరలోనే ప్రారంభం అవుతాయన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం అని ఇంకా ఎవరికైనా రాకపోతే అర్హులకు ఉచిత విద్యుత్ ఇచ్చేలా చేయాలన్నారు. అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తున్నాం కొత్తగా పేర్లు కూడా చేర్చాం ఇది నిరంతర ప్రక్రియ అని నూతన ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు. మన నియోజకవర్గంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శంగా స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామన్నారు. కాన్సర్ రాకుండా ప్లాస్టిక్ నిషేధిస్తూ హోటల్ లు, ప్రతి గ్రామానికి స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అభివృద్ధికి సంబంధించిన జిల్లా అధికారులను పిలిచి త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తాం అన్నారు. కోడ్ ఐపోగానే మీ గ్రామాల అభివృద్ధికి సంబంధించి నా దగ్గర ఉన్న నిధులు మంజూరు చేస్తాం అన్నారు. భీమదేవరపల్లిలో 15 స్థానాల్లో, ఎలకతుర్తి లో 11 గ్రామ పంచాయతీ లకు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందన్నారు. సర్పంచ్ లు పార్టీలకు అతీతంగా గెలిచినప్పటికీ ఆయా పార్టీల వారిగా హుస్నాబాద్ నియోజకవర్గంలో 173 గ్రామ పంచాయతీలకు 16 ఏకగ్రీవంగా గెలిచారన్నారు. 14 తారీకు చిగురుమామిడి, 17 హుస్నాబాద్, కోహెడ, అక్కన్న పేట, సైదాపూర్ మండల ఎన్నికలు జరుగుతాయని మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేబినెట్ మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నాం అన్నారు. కళ్యాణ లక్ష్మి గతంలో ఉన్న ఏ ఒక్క పథకం తీసేయకుండా కొనసాగిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ అక్కా చెల్లెలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం, మహిళలను బస్సులకు యజమానులు చేశాం, సన్న వడ్లు కు బోనస్ ఇస్తున్నాం, రైతు భరోసా, రైతు రుణమాఫీ చేశాం అన్నారు. హుస్నాబాద్ అంటే రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా గౌరవం పెరిగేలా చేస్తా ఆ ప్రయత్నాలు కొనసాగిస్తున్నామన్నారు. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, బాసర ట్రిపుల్ ఐటీ బ్రాంచ్, కరీంనగర్, జనగామ అక్కన్న పేట నాలుగు లైన్ల రోడ్డు, 250 పడకల ఆసుపత్రి, ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, మహా సముద్రం గండి, సర్వాయి పాపన్న కోట అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. నా తరుపున మీకు లేఖలు పంపించడం జరిగిందని అభివృద్ధికి సహకరించాలని, అన్ని రంగాల్లో నెంబర్ ఉండేలా కృషి చేస్తున్నాం అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసుకొని ఈ ప్రాంతానికి నీళ్ళు అందిస్తాం వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాం అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మేము కలిసి గ్రామాల అభివృద్ధికి పని చేస్తాం అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 173 మంది సర్పంచ్ లకు పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ప్లాన్ ఆఫ్ యాక్షన్ పై శిక్షణ ఉంటుందన్నారు. శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించాలని దానికి సంబంధించిన నివేదిక తయారు చేయాలని వైస్ చాన్సలర్ ను కోరుతూ జిల్లా మంత్రులం కలిసి ముఖ్యమంత్రిని కోరుతాం అని వెల్లడించారు.

## వైశ్య లైమ్‌లైట్ అవార్డు విజేత శ్రీరామ్ అనూషకి ఘన సత్కారం



**సిద్దిపేట, డిసెంబర్ 12, (ప్రజాజ్యోతి):** రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన ఆన్లైన్ ఓటింగ్ పోటీలో మోస్ట్ పాపులర్ వుమెన్ కేటగిరీలో విజయం సాధించి వైశ్య లైమ్ లైట్ అవార్డుకు ఎంపికైన శ్రీరామ్ అనూష దంపతులను సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి డా. మాంకాల నవీన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శి మాంకాల నాగరాణి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి శాలువా కప్పి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. మాంకాల నవీన్ కుమార్ నాగరాణి దంపతులు మాట్లాడుతూ, అనూష అకుంఠిత దీక్ష, పట్టుదల, నాయకుల మరియు బంధుమిత్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. దాదాపు 400 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడం ఆర్యవైశ్య గౌరవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లిందని తెలిపారు. అనూష విజయంలో తమకూ భాగస్వామ్యం లభించడంపై ఆనందం వ్యక్తం చేశారు. అనూష ఈ అవార్డును డిసెంబర్ 27న విజయవాడలో జరుగనున్న వేదికపై అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ నాయకులు మాంకాల సంతోష్ కుమార్, సుప్రియా, బాలమణి, అవార్డు గ్రహీత కుటుంబ సభ్యులు, వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేయాలి


- గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ హైమావతి సమీక్ష



**సిద్దిపేట,డిసెంబర్ 12, (ప్రజా జ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికల రెండవ విడత ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే. హైమావతి జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, జిల్లాలోని 10 మండలాలకు చెందిన 182 గ్రామపంచాయతీలలో 1644 వార్డుల ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఏకగ్రీవ గ్రామాలు , వార్డులను మినహాయించి మిగతా పోలింగ్ స్టేషన్లలో సక్రమమైన ఏర్పాట్లు ఉండాలని సూచించారు. రేపటినుండే ప్రతి మండలంలో డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్లు పూర్తిగా సిద్ధంగా ఉండాలని, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ తదితర అంశాల పంపిణీకి అడ్డంకులు లేకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సంబంధిత అధికారులు స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. ఆర్ఓలు, పిఓలు, ఓపిఓలు, పోలీస్ సిబ్బంది అలాగే ఇతర పోలింగ్ సిబ్బందికి లంచ్ సహా అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా ఎంపిడీఓలు, తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. జోనల్ ఆఫీసర్లకు కేటాయించిన రూట్ మ్యాప్ అనుసరించి పోలింగ్ సిబ్బందిని బస్సుల ద్వారా లంచ్ అనంతరం పోలింగ్ స్టేషన్లకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. స్టేషన్‌కు చేరుకున్న వెంటనే ఫర్నిచర్, బ్యాలెట్ బాక్స్, సీట్ల వ్యవస్థ వంటి అన్ని ఏర్పాట్లు ఫైనల్ చేయాలని కూడా ఆమె తెలిపారు. పోలింగ్ సిబ్బంది తగిన భోజన, నివాస సదుపాయాలు కల్పించడం పంచాయతీ సెక్రటరీల బాధ్యత అన్నారు. 14వ తేదీ ఉదయం మాక్ పోలింగ్ పూర్తి చేసి, ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగాలన్నారు. మధ్యాహ్నం 1 గంట సమయంలో లైన్లో ఉన్నవారికి టోకెన్లు అందించి, వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం కల్పించాలని సూచించారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ సెంటర్లు ,కౌంటింగ్ హాళ్లలో మొబైల్ ఫోన్లు పూర్తిగా నిషేధం అని తెలిపారు. గ్రామాల్లో బిఎల్ఓలు 100% ఓటర్ స్లిప్ పంపిణీని నిర్ధారించాలంటూ జిల్లాలోని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, జడ్పీ సీఈవో రమేష్, డిపిఓ రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా - బిఆర్ఎస్ అభ్యర్థి మోత్కు నిర్మల మల్లేశం





**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12 :** కత్తెర గుర్తుకు ఓటేసి ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే సునీతా రెడ్డి సహకారంతో కొనాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని కొనాపూర్ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి మోత్కు నిర్మల మల్లేశం, మండల బి ఆర్ ఎస్ యువత అధ్యక్షులు తునుకూల పల్లి సంతోష్ రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం నాడు పోటీలో ఉన్న వార్డు మెంబర్ అభ్యర్థులు, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ... చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ బి ఆర్ఎస్ పార్టీ తరఫున అవకాశం ఇచ్చినందున ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల కన్నారం ఎల్లయ్య బండి లక్ష్మి, కన్నారం పద్మ రావు, కన్నారం పద్మ ,చాకలి భాగయ్య, చన్నీలి రాజు, కాదులూరి నర్సమ్మ, తునుకూల పల్లి మురళీదర్ రావు అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తాం

- మాజీ మంత్రి మైనంపల్లి హన్మంత్ రావు





**దౌల్తాబాద్, డిసెంబర్ 12: ( ప్రజా జ్యోతి )** గ్రామ అభివృద్ధికి సహకారం అందించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా బాధ్యతలు తీసుకుంటామని మాజీ మంత్రి మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శుక్రవారం చేగుంట మండల పరిధిలోని బోనాల గ్రామం వద్ద దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ పంచమి రాజు, వార్డు సభ్యులు పంచమి వినోద్, పంచమి రామస్వామి, మిద్దె బాబు (సాయవ్వ) లను సన్మానించారు. మాజీ మంత్రి మైనంపల్లి హన్మంత్ రావు, దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి పట్ల ప్రజలకు నమ్మకం కలిగిన నాయకులు ఎన్నిక కావడం కోనాపూర్‌కు శుభ సూచికమని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేలా కొత్త ప్రజాప్రతినిధులు పనిచేయాలని కోరారు. ప్రాంతీయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోనాపూర్ గ్రామం ఎన్నడూ చూడని అభివృద్ధిని సాధించే అవకాశం ఇప్పుడు వచ్చినదని అన్నారు. ఉప సర్పంచ్ పంచమి రాజు నాయకత్వంలో గ్రామం మరింత ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలతో కలసికట్టుగా పనిచేస్తే గ్రామ అభ్యున్నతి సాధ్యమవుతుందని సూచించారు. కోనాపూర్ గ్రామంలో యువత రాజకీయాల్లో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. పారదర్శక పాలన, ప్రజలకందుబాటులో ఉండే సేవలు అందించడంలో కొత్తగా ఎన్నికైన నాయకులు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు పంచమి సంజీవ్,గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎర్ర రాంబాబు తదితరులున్నారు.

## నిప్పుతో ముప్పు.. అడవుల సంరక్షణ మనందరి బాధ్యత.!

- గ్రామంలో అటవీ శాఖ అధికారుల అవగాహన



**నర్సాపూర్/కౌడిపల్లి (ప్రజాజ్యోతి)** సమస్త జీవకోటి మనుగడకు అడవులే మూలాధారమని, వాటి పట్ల నిర్లక్ష్యం వహించి నిప్పు రాజేస్తే ప్రకృతికి తీరని ముప్పు తప్పదని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎం.డి. కరీముద్దీన్ స్పష్టంగా చెప్పారు. అడవుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే లక్ష్యంతో, నర్సాపూర్ రేంజ్ అటవీశాఖ అధికారులు గురువారం మండలంలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.

**జీవకోటికి చెట్లే ఆధారం**

అడవులు మనిషి కన్నా ముందే పుట్టాయి, అవి జీవకోటి ప్రాణులకు మూల ఆధారాలని, ప్రతి జీవి మనుగడకి చెట్ల వలన వీచే గాలే ఆక్సిజన్‘గా వెలువడుతుందని పేర్కొన్నారు. నిప్పుతో జరిగే అనర్థాలు మరియు అడవులను సంరక్షించే పద్ధతులపై గ్రామస్తులకు సమగ్ర అవగాహన కల్పించారు.

**చిన్న నిప్పురవ్వతో అపార నష్టం**

ప్రస్తుత కాలంలో చెట్ల ఆకులు రాలిపోయి, నేలపై ఎండిపోయి ఉంటాయని, ఈ పరిస్థితులలో అడవుల్లో సంచరించే వాహనదారులు లేదా పశువుల కాపలాదారులు నిర్లక్ష్యంగా పూర్తిగా ఆర్పకుండా పడేసే బీడీలు, సిగరెట్ల చిన్నపాటి నిప్పురవ్వ కూడా అతి సులభంగా అడవి మొత్తం కాలిపోయే ప్రమాదాన్ని సృష్టిస్తుందన్నారు. ఈ అగ్ని ప్రమాదాల వల్ల వన్యప్రాణులకు, ముఖ్యంగా ప్లాంటేషన్లలోని చిన్నపాటి మొక్కలకు తీరని నష్టం వాటిల్లుతుందని కరీముద్దీన్ వివరించారు. అడవి ప్రాంతాల్లో తిరిగేటప్పుడు ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్త వహించాలని ఆయన గ్రామస్తులకు సూచించారు.

**ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు తప్పవు**

అడవి సంపదను ధ్వంసం చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయని %ఖీూా% హెచ్చరించారు. అడవి ప్రాంతంలోని చెట్లను నరికివేసినా, లేదా నిర్లక్ష్యంగా నిప్పు రాజేసి అగ్ని ప్రమాదానికి గురిచేసినా... తెలంగాణ అటవీ చట్టం 1969లోని సెక్షన్ 20%-%1బి మరియు 20%-%1ఐ ప్రకారం చట్టరీత్యా శిక్షించబడతారని ఆయన స్పష్టం చేశారు. అడవుల పరిరక్షణ అనేది కేవలం అటవీశాఖ బాధ్యత కాదని, అది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. అవగాహన సదస్సులో సెక్షన్ ఆఫీసర్ రాజమణి, ఫారెస్ట్ బీట్ అధికారులు మౌనిక, శీర్గా భాయ్, మహమ్మద్ గౌస్, ఫారెస్ట్ వాచర్ భాను ప్రసాద్ మరియు గ్రామస్తులు మల్లయ్య, బాలేష్ గౌడ్, సత్య గౌడ్, నర్సింలు, వినేష్, శేఖర్, గణేష్, ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, బిక్షపతి తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా మొదటి విడత ఎన్నిక

- రెండవ, మూడవ విడత ఎన్నికకు అన్ని ఏర్పాట్లుపూర్తి
- టీం వర్క్‌తో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా మొదటి విడత పోలింగ్
- విద్యాశాఖ నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న ఉపాధ్యాయులకు జిల్లా పంచాయతీ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:** టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా మొదటి విడత ఎన్నికలు సజావుగా ముగిసిందని ఈ నెల 14,17 వ తేదీన జరిగే రెండు, మూడవ విడత ఎన్నికలను కూడా అదే రీతిలో జరిగేలా పని చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. రెండవ, మూడవ విడత ఎన్నికల నిర్వహణ మీద ఎంపీడీవో, తహసీల్దార్, , ఇతర పోలింగ్ అధికారులతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో పనిచేశారని, మొదటి విడత పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించిన అన్ని శాఖల సిబ్బందికి ముఖ్యంగా విద్యాశాఖ నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న టీచర్లకు జిల్లా పంచాయతీ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రెండవ, మూడవ విడత పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సరిగ్గా నిర్వహించాలని చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని, ఓటింగ్ కి సంబందించి ఇచ్చే నివేదిక లన్ని పూర్తి సమాచారం తో ఉండాలన్నారు. ఈ అంశం మీద అక్కడ ఉండే పోలింగ్ అధికారులు ఓటర్ల కు తెలియజేయాల న్నారు. పోలింగ్ అయిపోగానే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని.. వేగవంతం గా జరిగేందుకు అవసరమగు సిబ్బంది ని నియమించు కోవాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే అయిపోవాల న్నారు. తహసీల్దార్,ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు.

## సమయపాలన పాటించిన డాక్టర్ పై చర్య తీసుకోవాలి

**నారాయణఖేడ్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నాగల్గిద్ద మండలం కరస్ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ వినోద్ కుమార్ వైఖరి మారాలని, సమయపాలన పాటించకుండ ఇష్ట



రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని దీని వల్ల మారుమూల ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు పై అధికారులను వేడుకుంటున్నారు. ఇక్కడి చుట్టూ పక్కన అన్ని గ్రామాల ప్రజలు మరియు అటవీ ప్రాంతంలో ఉన్న తండా వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈవిషయం గురించి ఆయనకు చాల సార్లు గ్రామస్తులు గాని, యువత గాని అడిగితే గర్వాంగా ఏమైనా చేసుకొండి అని తిక్క తిక్క సమాధానం చెపుతున్నారని ప్రజలు తెలుపుతున్నారు. అలాగే వచ్చిన పేషెంట్స్ కి కూడా సరయైన ట్రీట్మెంట్ చేయకుండా నిర్లక్ష్యంగా ఏదో ఒక ట్యాబ్లేట్, సిరప్ లాంటివి ఇచ్చి ఆయన చాంబర్ లో ఫోన్ మాట్లాడుతూ, తూ తూ మంత్రంగా డ్యూటీ చేయడం జరుగుతుందని, కనీసం రిపోర్టర్ లు పోతే కూడా పట్టించుకోవడం లేదన్నారు. అంతే కాకుండా మీ ఊరి వారి గుద్దలో దమ్ముంటే ఇంకా స్టాఫ్ ని తెచ్చుకోండి అని నీఛంగా మాట్లాడి వారికి అవమానం కలిగించిన ఈయను వెంటనే సస్పెండ్ చేసి మా ఊరికి మంచి ఆఫీసర్ ను పంపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని ఎడల ఓట్లు అయినా తరువాత ఊరందరం కలిసి ధర్నా కర్యక్రమం చేపడతామని తెలపారు.

## ఖాన్ కాలనీలో ఏకే వాటర్ ప్లాంట్ ప్రారంభం



పరిగి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలోని ఖాన్ కాలనీలో శుక్రవారం ఏకే వాటర్ ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహ్మూద్ అలీ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాంట్ యజమానులు అబ్దుల్ అఫ్రోజ్, అబ్దుల్ ఓవైస్‌లకు మీర్ మహ్మూద్ అలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఈ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్లాంట్ యజమానులు మీర్ మహ్మూద్ అలీ తో పాటు ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాన్ కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పరిగికి రానున్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

- అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) శంకుస్థాపన చేయనున్న మంత్రి
- ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి



పరిగి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) : పరిగి నియోజకవర్గంలో అధునాతన సాంకేతిక విద్యాభివృద్ధికి ఒక కీలక అడుగుగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) నిర్మాణం ప్రారంభం కానుంది. నస్కల్, పరిగి మున్సిపాలిటీ పరిధిలో రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించబోయే ఈ భవనానికి శంకుస్థాపన కార్యక్రమం నేడు ఉదయం 10 గంటలకు జరగనుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరు కానున్నారని ఎమ్మెల్యే డా. టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పరిగి పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ:ప్రతి నియోజకవర్గంలో విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ కోర్సులు అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ మేరకు ఏటిసి కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పరిగి నియోజకవర్గానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా నస్కల్‌లో ఏటిసి ఏర్పాటు అవుతుందని అన్నారు. అన్ని రకాల టెక్నాలజీ, నైపుణ్య అభివృద్ధి కోర్సులు ఈ కేంద్రంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులు కోర్సులు పూర్తి చేసిన తర్వాత సమీపంలోని లగచర్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. పరిగి నియోజకవర్గంలో విద్య, ఉపాధి రంగాలకు భారీగా ఉపయోగపడే ఈ ఏటిసి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామని టిఆర్ఆర్ తెలిపారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మీదే

- సర్పంచు, ఉపసర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే





తాండూరు. డిసెంబర్ 12 ప్రజాజ్యోతి : గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఇక మీదేనని నూత నంగా ఎన్నికైన ఓగిపూర్ గ్రామ సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, పలువురు వార్డు సభ్యులకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణ శివారులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఓగిపూర్ సర్పంచ్ మ్యాతరి నారాయణ, ఉప సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు మీపైన నమ్మకంతో గ్రామ అభివృద్ధి కోసం పూర్తి బాధ్యత పెట్టారని గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మీపైన ఉందని చూపించారు. గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హర్ష వర్ధన్ రెడ్డి, గ్రామ నాయకులు, తదితరులు ఉన్నారు.

## సోదర మేలుకో... ఓటు విలువ తెలుసుకో

- సామర్థవంతమైన నాయకత్వం లేకుండా మంచి సమాజం ఏర్పడలేదు
- నీ ఓటు అంగట్లో సరుక...ఓటు ధర పలకడానికి
- ఓటు అనే రెండు అక్షరాలకు ప్రపంచ గతిని మార్చే శక్తి ఉంది తెలుసా ?
- చౌడాపూర్ మండల కేంద్రంలో ఓటు హక్కు పై అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమైనటేనా










చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఓటర్లను డబ్బులు,మద్యం వంటి వాటికి ప్రలోభాలకు గురి చేస్తూ ఓటర్లను వేల రూపాయలు పెట్టి కొనడం ఏంటి.అని పలువురు యువకులు ప్రశ్నిస్తూ మాలాంటి యువకులు రాజకీయంలో ప్రవేశించాలంటే కోట్ల రూపాయలు వేచించాల్సిందేనా అని చౌడాపూర్ మండల పరిధిలోని గ్రామాలలో యువతలో డబ్బు,మద్యం గురించి హాట్ టాపిక్ గా మారింది.పలువురు యువకులు తమ మాట రూపంలో వ్యక్త పరుస్తున్న మాటలు... డబ్బు, మాధ్యం వల్ల ప్రజలు విచక్షణతో ఆలోచించి ఓటు వేసే సంస్కృతిని కోల్పోతున్నారు.నేడు ఓటు ఒక సరుకుగా, ఎన్నికల వ్యవస్థ ఒక మార్కెట్‌గా మారింది. ఓటర్లు ప్రలోభాలకు గురికావడమే దీనికి కారణం. ముఖ్యంగా డబ్బు, మద్యంతోపాటు రకరకాల కానుకలతో రాజకీయ నాయకులు ప్రజల ఓట్లను కొల్లగొడుతున్నారు.ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. రాజకీయాల్లో నేరస్థుల సంఖ్య కూడా విపరీతంగా పెరుగుతుంది.మరోవైపు ప్రజాఅవసరాలు తీర్చే సమర్థ ప్రజాప్రతినిధులు రాజకీయాల్లో అరుదుగానే కనిపిస్తున్నారు. భారత రాజ్యాంగం సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించింది.తద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడిన్ని ప్రజాస్వామ్యంలో భాగం చేసింది.రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే సాంఘిక,ఆర్థిక,సమానత్వాన్ని సాధించాలని,రాజ్యాంగం యొక్క లక్ష్యం కూడా అదేనాని,రాజకీయ ప్రజాస్వామ్యం సామాన్యులకు అందకపోతే బాధితులు ఈ రాజ్యాంగ వ్యవస్థను కూల్చేస్తారని నవంబర్ 26,1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంటుకు సమర్పిస్తూ అంబేద్కర్ హెచ్చరించారని సూచించారు. దేశ భవిష్యత్తును కాపాడాల్సిన యువత ఓటు విలువ తెలుసుకొని సామర్థవంతమైన రాజకీయ నాయకుని ఎన్నుకొని గ్రామాలలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించుకొని అభివృద్ధి సాధించాలని పలువురు యువకులు ప్రజలకు సూచించారు.

## గ్రామ అభివృద్ధి కోసమే ప్రజలు పట్టం కట్టారు

- కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది
- సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే



తాండూరు డిసెంబర్ 12 ప్రజాజ్యోతి : గ్రామ అభివృద్ధి కోసం మీ రంతా సమిష్టిగా కృషి చేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న సర్పంచ్ వడ్డె చెన్నప్ప,ఉప సర్పంచ్ కుర్వ శ్రీనివాస్, అలాగే వార్డు సభ్యులకు సూచించారు. శుక్రవారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఏకాభిప్రాయంతో మిమ్ములను సర్పంచ్ గా ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారు అంతే బాధ్యతగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రజా ప్రతినిధులుగా ముందుండి సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు వార్డు సభ్యులు, తదితరులు ఉన్నారు.

## తాండూరులో ఫ్యాక్షన్ రాజకీయాలను తలపిస్తున్నాయి

- సర్పంచ్‌గా పోటీ చేసిన బెదిరింపులు
- వ్యాపారాలు చేసుకోరంటూ హెచ్చరికలు
- మేము మద్దతిచ్చిన సర్పంచ్‌లకు కాంగ్రెస్ కండువాలు!
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి




తాండూరు డిసెంబర్ 12 ప్రజాజ్యోతి : ఎన్నడు లేని విధంగా తాండూరు నియోజకవర్గంలో ఫ్యాక్షన్ రాజకీయాలను తలపించే విధంగా కాంగ్రెస్ వ్యవహారం కనిపిస్తుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మీడియా సమావేశంలో చెప్పారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణంలోని అయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ ప్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతుందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాలు రోజురోజుకు పెరుగుతున్నాయని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్లను కాంగ్రెస్ పార్టీలో కలుపుకునేందుకు ఎంతకైనా తెగిస్తున్నానని విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా కాలరాశి విధంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తే మీ వ్యాపారాలను దెబ్బతీస్తామని బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉంటే నీ ఆటలు సాగవని నీ అంతు చూస్తామని పోటీలోనే ఉండకుండా అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి అవగాహన లేమితో ఏమి చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి ఎక్కడ ఏ గ్రామం ఉన్నది కూడా తెలియని ఈ విధంగా స్థానిక ఎమ్మెల్యే తీరు కనిపిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులని టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ కండువాలు బలవంతంగా కప్పుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో 70 స్థానాలు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటే తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాత్రం మేము ప్రభంజనం సృష్టించామని గొప్పలు చెప్పుకోవడం ఏంటని ఇద్దేవా చేశారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన బిఆర్ఎస్ పార్టీని నమ్మిన సర్పంచులు తలోగ్గా లేదని చెప్పారు. తాండూర్ మండలం అల్లాపూర్, ఓగిపూర్, ఖాంజాపూర్ తదితర గ్రామాలలో సర్పంచ్లను మేము బలపరిచామని గెలుపొందిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పడం ఏమిటంటే విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేంద్ర రెడ్డి, నర్సి రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామలింగారెడ్డి, జిన్ గుర్తి నూతన సర్పంచు చరణ్‌లు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న స్వతంత్ర అభ్యర్థి జడల అనంతి

- ప్రజలలో జడల అనంతికి మంచి స్పందన వస్తుంది



బంట్వారం, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) : బంట్వారం గ్రామంలో శుక్రవారం స్వతంత్ర అభ్యర్థి జడల ఆనంతి కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల మద్దతు దారులకు దీటుగా ప్రచారం నిర్వహిస్తున్నారు, ప్రజలలో జడల ఆనంతి కి మంచి స్పందన వస్తుంది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, నాయకునిగా కాకుండా ఒక సేవకునిగా గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానన్నారు, ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో ఏం నరేష్, తదితరులు ఉన్నారు.

## విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు - స్థానిక ఎస్ఐ విమల



బంట్వారం, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) : బంట్వారం మండలంలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని స్థానిక ఎసఐ విమల అన్నారు, శుక్రవారం బంట్వారం మండలంలోని ఎన్నికల కోడ్ ఉన్నందున ఎవరు కూడా డీజేలను ఊరేగింపునకు వినియోగించరాదని, డీజే ఆపరేటర్లకు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,,, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ర్యాలీలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు,

## లార్డ్స్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిసాలిస్ డే...








బాలాపూర్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) : లార్డ్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా "క్రిసాలీస్ డే" నిర్వహించారు. బడంగ్ పేట్ లోని లార్డ్స్ స్కూల్లో ప్రైమరీ విద్యార్థుల చే క్రిసాలిస్ డే "కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లార్డ్స్ విద్యాసంస్థలను ఎంతగానో అభిమానించి ఆదరిస్తున్న మా విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాభివందనాలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంప్రదాయక విద్యావ్యవస్థకు విభిన్నంగా, ఆధునికతను జోడించి, ప్రయోగాల పరంపర ద్వారా, వినూత్న విధానంలో విద్యార్థులకు విద్యనందించే విధానమే క్రిసాలిస్ ఉద్దేశం అన్నారు.ఈ క్రిసాలిస్ విద్యా విధానం ద్వారా మేము ఈ విద్యా సంవత్సరం సాధించిన ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేయడమే మా మా ముఖ్య ఉద్దేశం.ఈ సంబరాలకు విచ్చేసి, మా విద్యార్థుల ప్రయోగాలను వీక్షించి వారిని ఆశీర్వదించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రతిభా పాటవాలను, వారు వివరించే విధానం చూసి ముగ్ధులయ్యారనన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇంచార్జ్ రేఖ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కుంగిపోయిన మ్యాన్‌హోల్

- బోయినపల్లి అయ్యప్ప సొసైటీ అయ్యప్ప గుడికి వెళ్లే రహదారిలో కుంగిపోయిన మ్యాన్‌హోల్



బోయినపల్లి ,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) : కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డ్ పరిధిలోని బోయినపల్లి అయ్యప్ప సొసైటీ అయ్యప్ప గుడికి వెళ్లే ప్రధాన రహదారిలో మ్యాన్ హోల్ ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. మ్యాన్‌హోల్స్ పై కప్పులు లేకపోవడంతో పాటు సుమారు 40 మీటర్ల మేరకు రోడ్ వేయకుండా వదిపెట్టారు దీంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధానంగా రాత్రి వేళలో ఆ దారిలో వేళ్లే వారు మ్యాన్‌హోల్ మూత కుంగిపోయి ఉండటంతో అందులో పడి గాయాల పాలవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. బోయినపల్లి ప్రాంతం లో ప్రసిద్ధి చెందిన అయ్యప్ప స్వామి దేవాలయం ఈ ప్రాంతం లో వున్నది, అయ్యప్ప మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు, భక్తులు స్వామి వారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తెల్లవారు జామున, సాయంత్రం పొద్దుపోయిన తరువాత ఆలయానికి వచ్చి వెళ్తున్నారు, ఈ క్రమంలో మ్యాన్‌హోల్ మూత కుంగిపోయి ఉందని గ్రహించని భక్తులు ప్రమాదాల బారిన పడుతున్నప్పటికీ కంటోన్మెంట్ బోర్డు అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.కంటోన్మెంట్ బోర్డు ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక చాలాచోట్ల మ్యాన్ హోల్స్ ద్వారా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారులు స్పందించి కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## వెంకటేశ్వర నగర్ కాలనీకి ప్రత్యేక చరిత్ర ఉంది

- వెంకటేశ్వర నగర్‌ను స్వతంత్ర డివిజన్‌గా ప్రకటించాలి
- ఎమ్మెల్యేకు, జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన వెంకటేశ్వర నగర్ జేఏసీ కమిటీ



కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రత్యేక చరిత్ర ఉందని కాలనీవాసులు అన్నారు. హైదరాబాదు మున్సిపాలిటీ సమయంలోనే ఈ ప్రాంతం కౌన్సిలర్ స్థాయిలో ఉండేదని నివాసులు గుర్తుచేశారు. ఆ తరువాత జిహెచ్ఎంసి ఏర్పాటుతో వెంకటేశ్వర నగర్‌ను ఇతర కాలనీలతో కలిపి వివేకానంద నగర్ డివిజన్‌లో విలీనం చేశారని తెలిపారు. వెంకటేశ్వర నగర్‌లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారని డివిజన్ పునర్వ్యవస్థీకరణలో అన్యాయం జరిగిందని నివాసులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన కొత్త డివిజన్ పునర్విభజనలో వెంకటేశ్వర నగర్ పేరును డివిజన్‌గా చేర్చకపోవడం పట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమావేశంలో వెంకటేశ్వర నగర్ బ్లాక్ కమిటీలు, టెంపుల్ కమిటీలు, అఖిలపక్ష నాయకులు, కాలనీవాసులు కలిసి 'వెంకటేశ్వర నగర్ జేఏసీ'ని ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర నగర్‌ను స్వతంత్ర డివిజన్‌గా ప్రకటించాలి అని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే, జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు జేఏసీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, కుమారస్వామి, వెంకటస్వామి సాగర్, వెంకట్ కుమార్, వేముల ఆంజనేయులు, దుర్గ ప్రసాద్, లక్ష్మీ నరసయ్య, కొత్త సత్యనారాయణ, చందుసాగర్, ముకయ, మునీశ్వరరావు, సత్యనారాయణ యాదవ్, భీమ్రావు, బొమ్మ శ్రీధర్, ఓదెల రమేష్, రాగుల యాదగిరి, అరవింద్, రామ్ చందర్, శ్యాము, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్-25లో ప్రభుత్వంతో గ్రావ్టన్ మోటార్స్ ఒప్పందం



హైదరాబాద్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) : గ్రావ్టన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్(గ్రావ్టన్ మోటార్స్) భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు గ్రావ్టన్ మోటార్స్ ఎండీ, వ్యవస్థాపకుడు పాక పరశురామ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం, బలమైన, భవిష్యత్‌కు సిద్ధమైన క్లీన్-మొబిలిటీ పర్యావరణ వ్యవస్థను నిర్మించాలనే రాష్ట్ర దృష్టిని ముందుకు తీసుకెళ్లే కీలకమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం, గ్రావ్టన్ మోటార్స్ ఈవీ పవర్ట్రెయిన్ తయారీ, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ప్రోడక్టు, అలాగే ఆటోనమస్ గ్రౌండ్ వెహికిల్స్(ఏజీవీఎస్) అభివృద్ధికి ప్రత్యేకమైన ఆధునాతన సదుపాయాలను ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు అమలు సజావుగా సాగేందుకు, వివిధ విభాగాలు, ఏజెన్సీల నుంచి వేగవంతమైన అనుమతులు, సమన్వయ సహాయం అందించే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం టీజీ-ఐపాస్ ద్వారా నిర్వహిస్తుందని తెలిపారు.

## తల్లి పైన కూతురు విజయం

ప్రజా జ్యోతి రూరల్ ప్రతినిధి డిసెంబర్ 12: కోరుట్ల మండలంలోని తిమ్మయ్యపల్లి గ్రామ సర్పంచ్ గా తల్లి



గంగవ్వ పై కూతురు పల్లెపుసుమ అశోక్ గెలుపొందారు. సర్పంచ్ గా ఎన్నికైన సుమ కొన్నాళ్ల కిందట అదే గ్రామానికి చెందిన యువకుడిని ప్రేమ వివాహం చేసుకోగా ఇరు కుటుంబాల మధ్య విభేదాలు వచ్చాయి. కాగా సర్పంచ్ ఎన్నికల్లో తల్లి,కూతురు పోటీపడ్డారు.

## విజయభేరి మోగించిన సర్పంచులు

కోరుట్ల రూరల్ ప్రజా జ్యోతి ప్రతినిధి డిసెంబర్ 12: కోరుట్ల మండలంలోని సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ 7స్థానాలు బిఆర్ఎస్ 6 స్థానాలు
బిజెపి 2 స్థానాలను కైవసం చేసుకోగా తిమ్మయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా పల్లపు సుమలత అశోక్, ధర్మారం సర్పంచ్ అభ్యర్థిగా దూడ రంజిత్ రెడ్డి, కల్లూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చిట్నేని లత రమేష్, సర్పరాజు పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నత్తి రాజ్ కుమార్, మాదాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భూలక్ష్మి దేవేందర్, చిన్నమెటుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎండి రహీం, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ధ్యాగ గంగాధర్, సంగం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చీటీ స్వరూప వెంకట్రావు, నాగుల పేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కేతిరెడ్డి గంగాజల భాస్కర్ రెడ్డి, జోగినపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బద్దం తిరుపతిరెడ్డి, గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రావుట్ల స్రవంతి శ్రీకాంత్, యూసఫ్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పల్లి రాణి రాజు, పైడిమడుగు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బడుగు భూమేష్, మోహన్ రావుపేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సరికెల్ల లతిక నరేష్ , అయిలాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ధ్యావనపల్లి రామకృష్ణ లు గెలుపొందగా కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి.

## చొప్పదండిలో పత్రికా విలేకరుల పక్షపాత ధోరణి

చొప్పదండి, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండలంలో కొందరు పత్రికా విలేకరులు పక్షపాత ధోరణి తో వ్యవహరించడం పట్ల పలువురు తమ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆరోపణలకు సంబంధించిన కంటెంట్ వచ్చినప్పుడు వివరణ తీసుకొని రాయాల్సింది పోయి పక్షపాత ధోరణితో వార్తలు రాయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. నిజా నిజాలు తెలుసుకొని వార్తలు రాయాలని, వార్తలు రాసే అవగాహన లేకుంటే అనుభవజ్ఞులు, సీనియర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఒక పత్రిక విలేఖరి ఇసుక వ్యాపారులను, మొరం వ్యాపారులను బెదిరించి బిల్డింగ్ కట్టుకున్నాడని, దీనికోసం నాయకుల వద్ద చందాలు కూడా వసూలు చేశాడని ఆరోపిస్తున్నారు. మరొక విలేఖరి మూడ శాస్త్రాన్ని జీవనోపాధిగా మలుచుకొని లగ్జరీ జీవితం అనుభవిస్తున్నాడని, పాత్రికేయ వృత్తిని తనకు కష్టమర్లు పెంచుకునేందుకు ఉపయోగిస్తున్నాడని విమర్శిస్తున్నారు. మరొక విలేఖరి తన కొడుకు గంజాయి కేసులో పట్టుబడ్డప్పటికీ తానేదో సమాజసేవ చేస్తున్నట్లు భావిస్తున్నాడని అన్నారు. తామే అసలైన మీడియా అన్నట్టుగా కొందరు ప్రవర్తిస్తున్నారని, ఆ భ్రమలోంచి బయటికి రావాలని హితవు పలికారు. తాగిపిచ్చి తినిపించే నాయకుల వార్తలు రాయడం, సామాన్యుల వార్తలను పట్టించుకోకపోవడం పక్షపాత ధోరణి కిందికి వస్తుందని అన్నారు. వ్యక్తిగతంగా దిగజారకుండా జర్నలిజం ప్రమాణాలు కాపాడాలని సూచిస్తున్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్

**జిల్లా జడ్జి సునీత కుంచాల ప్రారంభించి సేవలను పరిశీలన**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 12: పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి కుటుంబ సభ్యులు న్యాయ సంబంధిత సహాయాన్ని సులభంగా పొందేందుకు లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. గౌరవనీయ జిల్లా జడ్జి శ్రీమతి సునీత కుంచాల , ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.




శ్రీధర్ తో కలిసి ఈ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న చికిత్సా సౌకర్యాలు, విభాగాల పనితీరు, శుభ్రత, అత్యవసర సేవలు ఇలా అనేక అంశాలను సూపరింటెండెంట్ ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, "ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి. తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందుంటున్నాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, న్యాయ సేవాధికారులు పాల్గొన్నారు. జనసామాన్యానికి న్యాయ అవగాహన పెంపొందించే దిశగా ఈ హెల్ప్ డెస్క్ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు.

# నూతన గ్రామ సర్పంచుల సన్మాన కార్యక్రమం...

**- ప్రతిపక్షాలు ఎన్ని ప్రలోభాలకు గురిపెట్టిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు**


**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల,డిసెంబర్ 12 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలో జిఎస్ గార్డెన్ లో కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



తిరుమల గంగాధర్, కొంతం రాజం ల ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్ల, ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇట్టికార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడ కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, లు విచ్చేశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన సర్పంచులను, ఉ పసర్పంచులను, వార్డు మెంబర్లను,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి శాలువాలతో సన్మానించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో 78 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 44 స్థానాల్లో గెలుచుకోవడం జరిగిందన్నారు. కోరుట్ల మండలం తిమ్మాయిపల్లి, అయిలాపూర్, కల్లూరు, ధర్మారం, వెంకటాపూర్, చిన్న మెట్పల్లి ,మోహన్ రావు పేట, వంటి కీలక గ్రామాలతో పాటు మెట్పల్లి మండలంలోని వెల్లుల, బండలింగాపూర్, రామలచ్చక్క పేట, జగ్గాసాగర్, మల్లాపూర్ మండలంలోని పాత దామరాజ్ పల్లి, గోధూర్, శ్రీరాంపూర్, వాల్గొండ తండా నడి, కొత్త ధామ్రాజు పల్లి, ఇబ్రహీంపట్నం మండలం పకీర్ కొండాపూర్, వేముల కుర్తి, వంటి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందని ఇందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ



పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిదర్శనం అన్నారు వేంపేట గ్రామంలో గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం కాకుండా ఎల్లమ్మ గుడి వద్దకు రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారానే అక్కడ ప్రత్యర్థి అభ్యర్థులు ఎంత ఖర్చు పెట్టినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం అభినందనీయం గోధూర్ గ్రామ సర్పంచ్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా 1800 ఓట్ల మెజార్టీతో సమీప బిఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం జరిగిందని నూతనంగా గెలిచిన గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం అనునిత్యం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే ధ్యేయంగా పని చేయడం ద్వారానే ఈనాడు ఆయన అంత మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. వేంపేట గ్రామంలో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం ప్రతిపక్షాలు ఓటర్లను ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనునిత్యం గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయడమే కాకుండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయించడం ద్వారానే అక్కడ ఆయన గెలుపొందడం జరిగిందన్నారు కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లి గ్రామంలో తల్లి కూతుర్ల మధ్య బిఆర్ఎస్ పార్టీ చిచ్చుపెట్టి తల్లిని బలవంతంగా పోటీ చేయించడం జరిగిందన్నారు అయినా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించడం జరిగిందన్నారు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో జనరల్ స్థానం అయినప్పటికీ అక్కడ బీసీ అభ్యర్థిని నిలబెట్టి 570 కోట్ల మెజార్టీతో బీసీ అభ్యర్థి రామకృష్ణ గెలుపొందడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంఘ భవనాలకు నిధుల మంజూరు చేయడమే ఇట్టి గెలుపుకు నిదర్శనం అన్నారు అహంకారం అధికారం పనికిరాదని అహంకారం అధికారంతో రాజ్యాలు అధికారాలు కోల్పోతారన్నారు ముత్యంపేట గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం గ్రామానికి సంఘ భవనాల నిధులు మంజూరుకు ఎందుకు కారణమన్నారు ఫకీర్ కొండాపూర్ గ్రామంలో 30 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామంలోని సంఘ భవనాలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ఎందుకు నిదర్శనం అన్నారు రాబోయే స్థానిక సంస్థలు జడ్పిటిసి ఎంపీటీసీ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జరిపిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ వెల్లుల నూతన గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన వ్యక్తి అనునిత్యం గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం తపనపడే వ్యక్తి కాబట్టి ప్రతిపక్షాలు ప్రజలను ఎన్ని ప్రలోభాలకు పొడిచేసిన ఆయన గెలుపు ఎవరు ఆపలేకపోయారని అభివృద్ధి సంక్షేమము ఎప్పటికీ ప్రజలు గుర్తుంచుకుంటారని కావున ప్రతి ఒక్కరు కూడా అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేయాలని సూచించారు వేంపేట గ్రామంలో కూడా ప్రతిపక్షాలు ఓటర్లను ఎన్ని ప్రలోభాలకు గురిపెట్టిన అక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒక్క రూపాయి ఖర్చు చేయకుండానే గెలుపొందడం ఆయన గ్రామానికి చేస్తున్న సేవ ఎందుకు కారణమన్నారు నూతన గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ప్రతి ఒక్కరూ కూడా అవినీతి రహిత పాలన అందించాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని కావున ప్రతి ఒక్కరూ కూడా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డిమ్మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నార్

## కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజా జ్యోతి), డిసెంబర్-12:
అభివృద్ధి పనులకు ఆటంకంగా కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో ఆర్%డ%బీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ఎంపిడిఓ కార్యాలయ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ పాత భవనాలను వెంటనే తొలగించాలని అన్నారు.





శ్రీ హర్షలి సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ పట్టణంలోని పురపాలక కార్యాలయం, బాలికల ఎస్సీ హాస్టల్, ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి వరకు విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు డిసెంబర్ 16 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి వద్ద అవసరమైన డ్రైనేజీ నిర్మాణ పనుల ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్, ఆర్%డ%బీ డి.ఈ. రవికిరణ్ ,ఏఈ గుణశేఖర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏ ఈ కిషోర్, మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఆలీమొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు తమ ఆరోగ్యం, పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. దీనివల్ల చాలామంది మహిళలు రక్తహీనత గురించి తెలుసుకుని అధిగమించారని అన్నారు. తమ పిల్లలు ఎంత బరువు, ఎంత ఎత్తు ఉండాలి అనే విషయం పట్ల తల్లులకు అవగాహన పెరుగుతోందని తెలిపారు. తద్వారా పిల్లలకు పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని తెలిపారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగ పిల్లలు ఉన్నట్లయితే వారిని భవిత కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టీఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో




అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు నిరాదారం

చొప్పదండి, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి): తన తల్లి బాగోగులు తాను పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు నిరాధారమని ప్రముఖ పాత్రికేయుడు ఆరెల్లి శ్రీనివాస్ ఇటీవల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ముగ్గురం కలిసే తల్లిని పోషిస్తున్నామని, ఇటీవల ఆరోగ్యం క్షీణించడంతో హాస్పిటల్లో చేర్పించినట్లు తెలిపారు. అనంతరం ఇంటికి తీసుకువచ్చి తల్లికి అందరం కలిసికట్టుగానే సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఆరెల్లి చంద్రశేఖర్ వద్ద అమ్మకు సంబంధించిన నగలు ,డబ్బు ఉన్నాయని తమకు ఇవ్వకుండా, లెక్కలు చెప్పకుండా బెదిరిస్తున్నాడని తెలిపారు.

## నేడే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

చొప్పదండి, డిసెంబర్ 12(ప్రజాజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయం 2026- 27 విద్యాసంవత్సరం ఆరవ తరగతి ప్రవేశపరీక్ష ఈ నెల 13వ తేదీ ఉదయం 11:30 గం.ల నుంచి మధ్యాహ్నం 1:30 గం.ల వరకు నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ కే. బ్రహ్మానందరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 6,892 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు.

## కరాటేలో జాతీయ స్థాయికి అక్షర స్కూల్ విద్యార్థులు

రామడుగు,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) ఇటీవల వికారాబాద్లో జరిగిన ఎస్ జి ఎఫ్ పోటీల్లో కరాటే విభాగంలో రామడుగు మండలం గోపాలరావుపేట అక్షర స్కూల్ విద్యార్థినిలు అయిన తూడి అక్షర, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయికి



ఎన్నికయింది.అలాగే గుంటి శ్రీనిధి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించింది.వరుసగా ఎస్ జి ఎఫ్ గేమ్స్ లో రెండు సార్లు జాతీయ స్థాయికి పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునీందర్,కరాటే మాస్టర్ రాజు విద్యార్థులను అభినందించారు.

# ఇంటింటి ప్రచారం: బొడ్డు రోజాలక్ష్మీ

– గెలుపు దిశగా బిఆర్ఎస్




**సత్తుపల్లి డిసెంబర్12(ప్రజా జ్యోతి)** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బుగ్గపాడు బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా బొడ్డు రోజాలక్ష్మీ ఇంటింటి ప్రచారంలో ముమ్మరం చేశారు. గడపగడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుంటూ,మీ అందరి ఆశీస్సులు కావాలి, ఆశీర్వదించండి, మంచి పరిపాలన అందిస్తానని, ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని వేడుకున్నారు. ఆమెను అందరూ సాదరంగా ఆహ్వానిస్తూ,దీపారాధనతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోజాలక్ష్మి మాట్లాడుతూ గ్రామస్తుల ఆశీస్సులతో మంచి మెజారిటీ ఇవ్వాలని,మంచి పరిపాలన అందిస్తానని,గత ప్రభుత్వ కాలంలో అభివృద్ధికి డోకా లేకుండా పరిపాలన అందించారని, మీ ఊరు వ్యక్తిగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే, మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రచారం చేశారు. గత ప్రభుత్వ కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపునకు దోహదచేస్తాయని ఆమె తెలియజేశారు. ఆమె వెంట బి.ఆర్.ఎస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరుకుపల్లి సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా బొమ్మారెడ్డి

– పక్కా గెలుపుతో ప్రచారం – సిపిఐ, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి




**సత్తుపల్లి డిసెంబర్12(ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికల్లో చెరుకుపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం,స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్, సిపిఐ పార్టీ కలిపి బలపరిచిన అభ్యర్థి బొమ్మారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం అంటున్న స్థానికులు. గతంలో కూడా వారి మాతృమూర్తి,ఆయన కూడా సర్పంచి పదవులు చేసి ఎంతో సేవ ప్రజలకు అందించారని, ప్రస్తుత రాజకీయాల్లో సిపిఐ కాంగ్రెస్ తో కలిపి నన్ను ఎంచుకోవడం అభినందనీయమని, ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని,ప్రచారాన్ని ముందుకి కొనసాగిస్తున్నారు. అధిష్టానం ఆదేశాలతో, గ్రామస్తుల సహాయ సహకారాలతో,గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని,అభివృద్ధి తిరుగు లేకుండా,ఉత్తమ గ్రామపంచాయతీకి వచ్చే దిశగా మార్పులు తీసుకొస్తానని అన్నారు. శుక్రవారం సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు తడికమళ్ళ యోబు సహాయ సహకారాలతో, గ్రామంలోని అన్ని వార్డులను కలియతిరిగారు. ప్రతి ఒక్కరికి అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతుందని బొమ్మరెడ్డిని సర్పంచి అభ్యర్థిగా గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వేడుకొన్నారు.5వ వార్డులో పోటీ చేస్తున్న గడ్డం కృష్ణ గౌను గుర్తుపై మీ ఓటు వేయాలని ప్రచారం చేశారు. ప్రచారం చేసిన వారిలో నిమ్మటూరి రామకృష్ణ, కాంగ్రెస్ అభిమానులు, సిపిఐ అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు

# పాత మిట్టపల్లిలో ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి పోట్రు స్వప్న


– ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి అపూర్వ స్పందన




**తల్లాడ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోట్రు స్వప్న ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తన ఎన్నికల గుర్తుకు కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పోట్రు శరత్ బాబు సతీమణి స్వప్న కావడంతో గ్రామస్తులు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. మాజీ సర్పంచిగా ఆయన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. ఆర్థికంగా ఎంతో నష్టపోయి గ్రామ ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో ఉన్న ఆమె ఈసారి గెలుపు సునాయాసం అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల నాయకులతో కలిసి ఆమె ప్రచారంలో తన ప్రాముఖ్యత చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన ఎన్నికల గుర్తు కత్తెరకు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో నాయకులు సురేష్ బాబు, మహబూబ్, కృష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గెలిపిస్తే రామచంద్రాపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

– బీఆర్ఎస్ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి సుంకర నాగేశ్వరరావు



**తల్లాడ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):** రామచంద్రపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి సుంకర నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఉందని గెలిచిన వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. అదేవిధంగా గ్రామంలో ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరును అందిస్తున్నానని తెలిపారు. అందరికీ నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. అర్హులైన వారందరికీ పథకాలను అందిస్తానని వెల్లడించారు. తన ఎన్నికల గుర్తు కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని నాగేశ్వరరావు కోరారు.

# వెంగన్నపేటలో కాంగ్రెస్ అభ్యర్థి బోడా మౌనిక విస్తృత ప్రచారం

**తల్లాడ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని వెంగన్నపేట గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోడ మౌనిక విస్తృతంగా ప్రచారం చేపట్టారు. శుక్రవారం గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం చేపట్టారు. గ్రామంలో ప్రజలను కలుస్తూ తన ఎన్నికల గుర్తు ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అనుమోలు బుద్ధిసాగర్, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ దొడ్డ రామకృష్ణ, సూరయ్య, దారెల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీను, ఎక్కిరాల నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

– వైరా మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం – ఎయిడ్ సంస్థ జిల్లా కో–ఆర్డినేటర్ శ్రీనివాస్





**వైరా ప్రజాజ్యోతి డిసెంబర్ 12:** వైరా మండలాన్ని బాల్యవివాహ రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మధు జూనియర్ కళాశాల నందు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని గురువారం కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూర్ణాదేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు. బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క విద్య ఆరోగ్యం మరియు జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసే ముందు తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. బాల్య వివాహం చేయడం వల్ల నూరు శాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు. వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారులు యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారా బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ , టీం సభ్యులు ఎక్కిరాల రాందాస్, పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, మధు కళాశాల సెక్రటరీ మల్లంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ రంజిత్, ప్రిన్సిపాల్ రాంబాబు, చారి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధి బాధ్యత నాది

– కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను ఆదరించండి: ఎమ్మెల్యే




**ఇల్లందు, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయల అభివృద్ధి బాధ్యత తనదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని బొజ్జాయి గూడెం, పూబెల్లి, బాలాజీ నగర్, ఇందిరానగర్, సిఎస్పీ బస్తీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చేసి చూపే ప్రభుత్వం అని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 100కు పైగా పంచాయతీలను గెలుచుకోవడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్ర భాగాన నిలిచిందని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మండల అధ్యక్షుడు పులి సైదులు, మాజీ వైస్ యంపిపి మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నరసింహారావు, చిట్టిబాబు, కాకటి భార్గవ్, వల్లాల రంజిత్, పాయం కృష్ణ ప్రసాద్, చీమల వెంకటేశ్వర్లు, బండి ఆనంద్, సందుపట్ల రాజేందర్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీమ్, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పూనెం కవిత గెలుపుకై ముమ్మర ప్రచారం




**ఇల్లందు, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూనెం కవిత ను గెలిపించాలని శుక్రవారం కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. గత గత పంచాయితీ సర్పంచ్ గా పూనెం కవిత పంచాయితీని ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో అభివృద్ధిలో పరుగులు పెట్టించడం జరిగిందని, మరో మారు పూనెం కవిత ను ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ పూనెం కవితతో వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, సిపిఐ నాయకులు శ్రీనివాస్, గుగులోత్ కృష్ణ, కాంగ్రెస్, నాయకులు జీవి భద్రం, ఎట్టి హరికృష్ణ, సామ్రాట్, వడ్ల శ్రీను, పూనెం మధు, నీలపు రమేష్, గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# దనసరి స్రవంతి గెలుపుకై ప్రచారం



**ఇల్లందు, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** మండలంలోని తిలక్ నగర్ గ్రామపంచాయతీ సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దనసరి స్రవంతిని గెలిపించాలని శుక్రవారం కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. గత పంచాయితీ సర్పంచ్ గా దనసరి స్రవంతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, పంచాయితీని అభివృద్ధి చేయడం జరిగింది. మరో మారు దనసరి స్రవంతి ని గెలిపిస్తే ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో పంచాయతీని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఈసం లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు దనసరి రాజు, ఎట్టి హరికృష్ణ, పూనెం మధు, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ మెయిన్ వర్క్ షాప్‌లో రక్షణ పక్షోత్సవాలు








**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 12 – ప్రజాజ్యోతి:** సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, వర్క్ షాప్ లలో నిర్వహించే 56 వ రక్షణ పక్షోత్సవాలు -2025 లో భాగంగా శుక్రవారము నాడు సింగరేణి కార్పొరేట్ పరిధిలోని మెయిన్ వర్క్ షాప్ లో రక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రక్షణ పక్షోత్సవాలు సంధర్భముగా విచ్చేసిన కన్వీనర్ జిఎం(ఈ%డ%ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం, తనిఖీ బృందం వారిని జిఎం(ఈ%డ%ఎం) సెంట్రల్ వర్క్ షాప్ శ్రీ ఎన్.దామోదర రావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అందరూ కన్వీనర్ జిఎం(ఈ%డ%ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం రక్షణ పతాకాన్ని ఆవిష్కరించి మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులందరించే అందరిచే రక్షణ ప్రతిజ్ఞను చేపించారు. కన్వీనర్ జిఎం(ఈ%డ%ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం, జిఎం(ఈ%డ%ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, ఇతర తనిఖీ సభ్యులు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ వ్యాప్తముగా ప్రతి ఏడాది రక్షణ వారోత్సవాలను జరుపుకుంటున్నామని అదే విధముగా ఈ ఏడాది రక్షణ పక్షోత్సవాలు నిర్వహించు కుంటున్నామని తెలిపారు. ఈ రక్షణ చర్యలలో ప్రతీ ఒక్క ఉద్యోగి పాల్గొనాలని, పాల్గొనటమే కాకుండా పని ప్రదేశాలలో అదే విధముగా ప్రతిరోజూ మన జీవితం లో కూడా రక్షణ చర్యలను పాటించాలని తెలిపారు. పని ప్రదేశాలలో వ్యక్తిగత రక్షణ చర్యలను పాటిస్తూ మన తోటి ఉద్యోగులు కూడా రక్షణ చర్యలను పాటించే లా చూడాలని, ప్రతి ఉద్యోగి ఎస్ఎంపి(సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్), ఎస్ఓపి(సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) లను పని ప్రదేశాలలో పాటించేలాగా ఉద్యోగులకు అవగాహన కల్పించాలని తద్వారా ముందస్తు చర్యలను తీసుకొని ప్రమాదాలు నివారించటమే కాకుండా ఉద్యోగులు ప్రమాదాల బారిన పడకుండా చేసి ప్రమాద రహిత సంస్థగా చేయవచ్చని తెలిపారు. నా భద్రతే నా కుటుంబ భద్రత అనే ఆలోచనతో పని ప్రదేశాలలోనే కాకుండా నిత్య జీవితం లో కూడా భద్రతా చర్యలు పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయం లో హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ లను దరించి ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి మరియు ఉత్పాదకతలను సాదిస్తూ కంపనీ అభివృద్దికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు. అనంతరం మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు రహదారి భద్రత మరియు పని ప్రదేశాలలో తీసుకొనవలసిన రక్షణ చర్యలపై నాటకాన్ని ప్రదర్శించారు. ప్రతీ ఒక్క ఉద్యోగికి సిపిఆర్ ( కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) పై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశం తో ఈ భద్రతా పక్షోత్సవాలలో సిపిఆర్ ( కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) ఎలా చేయాలని వివరించారు. అనంతరం రక్షణ తనిఖీ బృందం మెయిన్ వర్క్ షాప్ లోని పని ప్రదేశాలలో తీసుకునే రక్షణ చర్యలు, కార్పొరేట్ పరిధిలోని సబ్ స్టేషన్ మరియు కాలనీలలోని ఎలెక్ట్రిక్ లైటింగ్ లను ప్రత్యక్షముగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో జిఎం(ఈ%డ%ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం, డిజిఎం(ఈ%డ%ఎం) మెయిన్ వర్క్ షాప్ ఎం.రాజశేఖర్, తనిఖీ బృందం ఎస్ఈ(ఈ%డ%ఎం) 132 కేవి సబ్ స్టేషన్ కే.వేలాద్రి, ఎస్ఈ(ఈ%డ%ఎం) సిహెచ్‌పి ఇల్లందు జి.దామోదర్, పివికే-5 ఇంక్లయిన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ పరశురాం, ఫోర్మెన్ కే.సుధాకర్, ఫోర్మెన్ ఆర్ఆర్టి జి.నాగ సాయి సందీప్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఎస్ఈ(ఈ%డ%ఎం) ఏవి రావు, డివై.ఎస్ఈ(ఈ%డ%ఎం) నరేష్ బాబు, జేటిఓ కే.మదన్ గోపాల్, ఇతర ఇంజనీర్లు, యూనియన్ నాయకులు, మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, అప్రెంటిస్ విద్యార్థులు

# 14న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

### తప్పుడు ప్రచారాలు, అక్రమ వసూళ్లపై అడ్-హాక్ కమిటీ హెచ్చరిక
### మామిడి సోమయ్యకు సంఘంతో సంబంధం లేదనడం అవివేకం
### జర్నలిస్టుల హక్కులు%-% సంఘ బలోపేతంపై కీలక నిర్ణయాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
స్థానిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభ ఈ నెల 14న జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి, కో-కన్వీనర్లు అర్వపల్లి నగేష్,నానబాల రామకృష్ణ, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్ లు తెలిపారు. ఈ మహాసభను ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆధ్వర్యంలో





నిర్వహిస్తుండగా,వారికి సంఘంతో సంబంధం లేదని ప్రచారం చేయడం అవివేకమని స్పష్టం చేశారు.జిల్లా మహాసభల పేరుతో కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం లభించిందని, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో జరిగే ఏ వసూళ్లనైనా కఠినంగా ఖండిస్తున్నామని కమిటీ సభ్యులు హెచ్చరించారు.రాష్ట్ర,జిల్లా కమిటీల కాలపరిమితి ముగిసినా పదవుల్లో కొనసాగుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారిని జర్నలిస్టులు గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఈ మహాసభలో జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ,జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్,అక్రిడేషన్ కార్డులు, మహిళా జర్నలిస్టుల పరిరక్షణ-హక్కులు వంటి ముఖ్య అంశాలపై చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు.మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ జిల్లా నాయకులు వంగా పుంగమ గౌడ్,కప్పల మధు,అమరబోయిన ఉపేందర్,కందరబోయిన కృష్ణ,కాసోజు శ్రీధర్, షకీల్,నజీర్,స్వర్ణ,అఖిల్,ప్రణయ్ హేమంత్,కాశి,శశి శివకుమార్,అర్జున్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్యూషన్ టీచర్ దాష్టీకం

**హైదరాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి):** ఓ చిన్నారిపై ట్యూషన్ టీచర్ దాష్టీకానికి పాల్పడింది. సరిగా చదవడం లేదన్న కారణంగా అట్లకాడతో వాతలు పెట్టడంతో చిన్నారికి గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్‌పేటలోని ఓయూ కాలనీకి చెందిన ఏడేళ్ల బాలుడు ఒకటో తరగతి చదువుతున్నాడు.

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం



మొదటిపేజీ తరువాయి..

బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి ఆత్మ శాంతించాలని భగవంతుడును ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాదంపై ఆంధప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం



మొదటిపేజీ తరువాయి..

చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ ప్లలెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి ప్లలె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

మొదటిపేజీ తరువాయి..

సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు




అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆ÷-జబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఎర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా. వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం. హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణ గుట్ట నియోజకవర్గాల్లో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జనంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సైదాబాద్‌లో స్టీల్‌బ్రిడ్జి పనులను



పరిశీలించి ఐదేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిందేమీ లేదని విమర్శించారు. పాతబస్తీలో పర్యటిస్తే గోతులమయంగా మారిన రోడ్లు, 30ఏళ్ల క్రితం వేసిన మ్యాన్‌హోళ్లు తప్ప నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు కనిపించడం లేదన్నారు. పురాణ షహర్ కాదు.. హమారా షహర్ అని, అందరితో సమానంగా అభివృద్ధి జరగాలని కోరారు. గౌలిపురా ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలన్నారు. పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం తక్కువ బ్డడెట్ ఇచ్చి చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించారు. ముసారాంబాగ్ చౌరస్తాలో ఎ?సీ, ఎస్‌టీ, బీసీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దానిపై ఆధారపడిన చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదముందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం విద్యార్థులకు స్కూటీలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. యాకుత్‌పుర నియోజకవర్గం సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, చింతల బస్తీల్లో కవిత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చినా బస్తీల్లో కనీస మౌలిక సదూపాయాలు లేక ప్రజలు దుర్భర జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు శైలజా గౌడ్, రాధాకృష్ణ, ఆశిశ్ దూబె, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ఒఎ టూల్స్?జ్జీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967